
కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 23 ఫిబ్రవరి 2024 | 10పేజీలు



## నేషనల్ హైవే రోడ్డు పనులు వేగవంతం చేయండి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - రోడ్డు పనులపై సమీక్ష

సూర్య కరీంనగర్ ప్రతినిధి






# వనం నుండి జనంలోకి

సూర్య పెద్దపల్లి ప్రతినిధి..

- కొలువు తీరిన వన దేవతలు సమ్మక్క సారలమ్మ
- అధిక సంఖ్యలో దర్శించుకుంటున్న భక్తులు
- కుంభమేళా తర్వాత అత్యధికులు హాజరయ్యే జాతర
- కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసిన అధికారులు

2లో

## బొగ్గు ఉత్పత్తిలో రికార్డు సృష్టించిన ఓసీపీ -1

- ఫిబ్రవరి 4 వ తేదీ కే 100 శాతం బొగ్గు ఉత్పత్తి
- ఉద్యోగులను అభినందిస్తున్న అధికారులు

సూర్య, సెంటినరీ కాలనీ

ఆర్జీ-3 డివిజన్‌లో ఓసీపీ -1 ప్రాజెక్ట్ బొగ్గు ఉత్పత్తిలో రికార్డు సృష్టిస్తుంది. 2023-2024వ ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను 56 రోజులకు ముందుగానే సాధించడం విశేషం. ఏప్రిల్ -1వ తేదీ నుంచి మార్చి-31వ తేదీ వరకు 30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని నిర్దేశించారు.



కాగా ఫిబ్రవరి 4వ తేదీ వరకు 30లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 100 శాతం ఉత్పత్తి సాధించారని జీ.ఎం (మిగతా 2లో)

## రామరాజ్య స్థాపనకు మనమంతా కృషి చేద్దాం

-నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

సూర్య -కోరుట్ల



బూత్ స్థాయి నుండి పార్లమెంటు స్థాయి వరకు బిజెపి పార్టీ గెలుపు నకు కృషి చేస్తూ రాబోయే రోజుల్లో రామరాజ్య స్థాపనకు మనమంతా కృషి చేద్దామని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు సూచించారు. గురువారం పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంలో ఏర్పాటుచేసిన కోరుట్ల నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసేది బూత్ స్థాయి కార్యకర్తలేనని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులను ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం రైతులను ఎన్నో ఇబ్బందులకు గురి చేసిందని వారికి వెన్నంటే ఉండి కొట్లాడిన పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి మేలు జరగలేదని, ప్రస్తుతం కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అంతే ఉన్నదని అధికారంలోకి వచ్చిన తర్వాత దేవుళ్ళ (మిగతా 2లో)





# వనం నుండి జనంలోకి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి..**

జిల్లావ్యాప్తంగా వన దేవతలు కొలువుదీరారు. గురువారం సాయంత్రం డప్పు చప్పుళ్ళు భక్తుల నృత్యాలు కోలాటాల నడుమ సమ్మక్క తల్లి గద్దెని చేరుకుతుంది. భక్తుల పాలిట కొంగు బంగారు మై కోరిన కోరికలు తీర్చే సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. వన దేవతలకు ఎత్తు బంగారం, ఎదుర్కోళ్లు సమర్పించారు. కేశఖండనం వద్ద భక్తుల రద్దీ కనివించింది. వలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు.



**వనం విడి జనంలోకి దేవతలు..**

**సూర్య-గోదావరిఖని:**

సమ్మక్క-సారలమ్మలు వనం వీడి జనారణ్యంలోకి వచ్చి గద్దెలపై కొలువుదీరారు. సంప్రదాయ బద్దంగా ఆదివాసి, గిరిజన పూజారులు సమ్మక్క అమ్మవారిని జనగామ గ్రామం నుంచి గద్దెపైకి తీసుకోవచ్చారు. దేవత రాకను సూచిస్తూ డప్పులు, శంఖం ధ్వనులతో ఈ ప్రాంతం ప్రతిధ్వని ంచింది. ఆధ్యాత్మిక ఉత్సవాన్ని బలపరిచే విధంగా సమ్మక్క గద్దెపై కొలువుదీరింది. ఇప్పటికే బుధవారం సాయంత్రం సరలమ్మ గద్దెపై రావడంతో శుక్రవారం ఇద్దరు తల్లులు భక్తులకు దర్శనమిస్తారు. భక్తులు పెద్ద ఎత్తున మొక్కులు చెల్లించుకొనున్నారు. శనివారం సాయంత్రం దేవతలు వన ప్రవేశం చేయడంతో జాతర ఉత్సవాలు ముగుస్తాయి. మొక్కులు, దర్శనం కోసం వచ్చే వారి సంఖ్యతో గోదావరి నది పరివాహ ప్రాంతం పూర్తిగా భక్తులతో నిండిపో యింది. ఈసారి ఏర్పాట్లను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్వయంగా తానే పర్యవేక్షించడం, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలంటూ పదేపదే అధికారులను ఆదేశించడంతో ఏర్పాట్లపై భక్తులు సంతోషం వ్యక్తం చేయడం కనిపించింది. మునుపెన్నడూ లేని విధంగా అధికారులు ఏర్పాటు చేయడంపై భక్తులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా మొక్కులు చెల్లించుకుంటున్నారు.

**దర్శనం కోసం బారులు తీరిన భక్తులు..**

**సూర్య-పెద్దపల్లి రూరల్..**

వనం నుండి జనంలో కి వచ్చిన సమ్మక్క సారలమ్మ లు గద్దె పై కొలువు తీరారు. కోరుకున్న వారికి కొంగు బంగారమై... కోరికలు తీర్చే తల్లులై... భక్తులకు దర్శనం ఇచ్చారు. ఎత్తు బంగారాలు, తలనీలాలు సమర్పించుకొని భక్తులు కోరికలు తీర్చాలని అమ్మవార్లను వేడుకున్నారు. కోయ పూజారులు సమ్మక్కను అంగరంగ వైభవంగా డబ్బు చప్పుల మధ్య తీసుకువచ్చి గద్దెలపై ఉంచారు. మండలంలోని తురకల మద్దికుంట హనుమంతుపేట గ్రామాల్లో జరిగే జాతరకు జన సందోహంతో నిండుకుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖతోపాటు కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రామగుండం సిపి ఆదేశాల మేరకు ఏసీపి జి. కృష్ణ పర్యవేక్షణలో సీఐ కృష్ణ సూచన మేరకు ఎస్సై లక్ష్మణరావు పటిష్ట బందోస్తు ఏర్పాటు చేశారు. అలాగే విద్యుత్ అంతరాయం ఉండకుండా విద్యుత్ శాఖ , వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కూడా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. హనుమంతుని పేట కమిటీ చైర్మన్ సుధాకర్ రావు సబ్యులు రంగు యుగంధర్, బయ్యపు కొమురయ్య , దామ కనకయ్య, గుజ్జుల గోవిందు, బండి సతీష్, సురభి రవిందర్ రావు , నూనె మల్లయ్య , కనికి రెడ్డి తిరుపతి, మొండెద్దుల పాపయ్య , గుర్రాల సతీష్, కందుల శ్రీనివాస్ , కంది చంద్రయ్య , వేల్పూరి సంపత్ రావు , కారుపక చెంద్రయ్య, గుర్రాల వాసు, నూనె భూమయ్య, స్వామి, తురుకల మద్దికుంట జాతర కమిటీ చైర్మన్ ముత్యాల రాజయ్య, ప్రధాన కార్యదర్శి ముత్యాల వెంకటస్వామి, కోశాధికారి కనకట్ల హనుమంతు, ఉపాధ్యక్షులు సందనవేన తిరుపతి, బ్రాహ్మణపల్లి లక్ష్మీ నరసయ్య, సహాయ కార్యదర్శి దాడి రాజయ్య, ప్రచార కార్యదర్శి చిట్టేటి రాజిరెడ్డి, చిల్లోజు రాజేశం, కార్యవర్గ సభ్యులు అక్క పెల్లి సారయ్య, ఈదునూరి భూమయ్య , వార్డు సభ్యులు చంద్రయ్య, తిరుపతి గ్రామ పెద్దలు సంపత్ రెడ్డి , కొండ భూమయ్య, మామిడి లక్ష్మయ్య , ముక్కెర లక్ష్మయ్య, స్వామి, మొండయ్య , ఐలయ్య శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



**గద్దెలపైకి సమ్మక్క సారలమ్మల ఆగమనం..**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమైన వనదేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ లు గురువారం గద్దెలకు చేరారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మీర్జ%శీ%పేట, పెగడపల్లి, పెద్దరాతుపల్లి గ్రామాల్లో కోయ పూజారుల చే బండ దేవతల నుండి సమ్మక్కను భక్తజన సందోహం మధ్య గ్రామస్తులు, యువకులు జాతర ఉత్సవ కమిటీ అంగరంగ వైభవంగా డప్పు చప్పుళ్ళ మధ్య శివశక్తుల నృత్యాల మధ్య తీసుకోవచ్చి సమ్మక్కకు గద్దెలపై ప్రతిష్టించారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు, యువకులు ప్రజా ప్రతినిధులు జాతర కమిటీ సభ్యులు పాల్గొని నృత్యాలు చేస్తూ ఆనందోత్సవాల మధ్య గడిపారు. సమ్మక్క,సారలమ్మ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఓంకార్ యాదవ్, తన సిబ్బంది తో తగు చర్యలు తీసుకుంటున్నారు. జాతర ఉత్సవాలను స్థానిక తాహసిల్దార్ ఎండి జాహెద్ పాషా, ఎంపీడీవో కలకోటి రామ్మోహన్ చారి లు పరిశీలించారు,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాసర్ల తిరుపతిరెడ్డి సమ్మక్క, సారలమ్మ ను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సుధాకర్ గోవర్ధన్, పంచాయతీరాజ్ శాఖ ఏఈ జగదీష్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, జాతర కమిటీ చైర్మన్ లు ఉయ్యాల అశోక్, శ్రీపతి మొగిలయ్య గౌడ్,అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉయ్యాల సుమన్, ఎంపీటీసీ లు గూడేపు జనార్ధన్ రెడ్డి, సుముఖం నిర్మల మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ లు పుప్పాల నాగార్జున రావు, అరెల్లి సుజాత రమేష్, ఓరుగంటి కొమురయ్య గౌడ్, సిరికొండ కొమురయ్య, అయిత శ్రీనివాస్, నక్కల రాజమల్లు,మాజీ ఎంపిటిసి పోచాల సదానందం, జాతర కమిటీ వైస్ చైర్మన్ మూల రాజు, కోశాధికారి కెక్కెర్ల రాజమల్లు, అభివృద్ధి కమిటీ కోశాధికారి రామిడి వెంకట్ రెడ్డి,కమిటీ సభ్యులు, గ్రామస్తులు వీరగోని సదయ్య గౌడ్, చిలువేరు గణపతి, జంగా సుఖేందర్ రెడ్డి, చలిగంటి రామచంద్రం, నక్కలగిరి, గోపగోని రాజయ్య గౌడ్, ఉయ్యాల నరేష్, ఉయ్యాల రాజసాబ్, తిప్పని తిరుపతి, పుల్లూరి సదానందం, పుల్లూరి రాజయ్య, పుల్లూరి రవికుమార్, పుల్లూరి సాగర్, జంగా తిరుపతి రెడ్డి, జంగ రమణారెడ్డి, నక్కల కొమురయ్య, సిరికొండ అశోక్, ఉయ్యాలసాగర్, కొండా శ్రీనివాస్, జాతర కమిటీ సభ్యులు, యవకులు, మహిళాలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



**అమ్మవార్లను దర్శించుకున్న ప్రజాప్రతినిధులు..**

**సూర్య ముత్తారం...**

మైదంబండ గ్రామం లో ఎల్పమ్మా అమ్మవారి ని వనదేవతలైన సమ్మక్క, సారలమ్మ తల్లులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న ముత్తారం మండల జడ్పిటిసి చెల్కల స్వర్ణలత అశోక్ కుమార్, మండలం లోని ప్రజలను చల్లంగా చూడాలి అని వేడుకోవడం జరిగింది, విరీ వెంట మైదంబండ ఎంపీటీసీ బియ్యని శ్యామల సదానందం, పోతారం మాజీ సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, బియ్యని వినయ్ కుమార్, బియ్యని రాజయ్య ,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే రోడ్డు పనులు వేగవంతం చేయండి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి - రోడ్డు పనులపై సమీక్ష**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎక్కడా ఏ ఇబ్బంది తలెత్తిన వాటిని పరిష్కరించుకుంటూ కరీంనగర్ - వరంగల్ నేషనల్ హైవే రోడ్డు పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి ఆదేశించారు. గురువారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నేషనల్ హైవే రోడ్ అథారిటీ అధికారులు, ఇరిగేషన్ అధికారులతో హైవే రోడ్డు పనులపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ రోడ్డు పనులు ఎలా సాగుతున్నాయి.. భూ సమస్యలు ఏమైనా ఉన్నాయా.. సమస్యల పరిష్కారానికి చర్యలు.. పరిహారం తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు, చెరువులకు సంబంధించిన సమస్యలపై జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో పాటు ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. రోడ్డు పనులు మాత్రం వేగవంతం చేయాలని సూచించారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉండవద్దని పేర్కొన్నారు. భూ సమస్యలు ఉంటే ప్రభుత్వంతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, కరీంనగర్ ఆర్డీవో కే మహేశ్వర్, నేషనల్ హైవే అథారిటీ డైరెక్టర్ మాధవి, ఇరిగేషన్ ఎస్ఈ (ఎల్ఎండీ), శివకుమార్, డీఈలు వేణు, సంతోష్, కవిత, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తి లో రికార్డు సృష్టించిన ఓసీపీ -1

(మొదటి పేజి తరువాయి)

నరేంద్ర సుధాకర్ రావు, ఓసీపీ -1 ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ తెలిపారు. ఇక ప్రతి రోజూ పదివేల టన్నులకు పైగా బొగ్గు ఉత్పత్తి సాధిస్తారు. ఈ నెల 16వ తేదీన ఒక్క రోజు 15.050 టన్నుల ఉత్పత్తి సాధించి మరో రికార్డ్ సృష్టించారు. ఇక (ఓబి) మట్టి విషయానికి వస్తే సింగరేణి యంత్రాల ద్వారా 60 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను, 51 లక్షల క్యూబిక్ మీటర్లు ఓబి తీశారు. ఓబి కాంట్రాక్టర్ ద్వారా 130 లక్షల క్యూబిక్ మీటర్లకు గాని 132 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబిని తీశారు. ఇక సైలో బంకర్ ద్వారా 80 లక్షల బొగ్గు రవాణా ఎన్.టీ.పీ.సీ కి, ఇతర ప్రాంతాలకు రవాణా చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 72.93 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేశారు. ప్రతిరోజు సుమారు 30 వేల టన్నుల బొగ్గు రవాణా చేస్తున్నారు.

**అందరి కృషితోనే రికార్డు స్థాయి ఉత్పత్తి:-**

**-ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ**

ఓసీపీ-1లో అధికారులు, సూపర్వైజర్లు, కార్మికులు ఇతర ప్రైవేటు ఉద్యోగుల సహకారంతో రికార్డు స్థాయి ఉత్పత్తి జరి గింది. సీఅండ్ఎండీ నూనవత్ బలరాం, డైరెక్టర్లు ఎన్.వి.కే శ్రీనివాస్ (ఆపరేషన్స్), జి.వెంకటేశ్వర్ రావు (పి&పి), బి. సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎమ్), ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు ల ప్రోత్సాహంతో బొగ్గు ఉత్పత్తి సాధించాం. ఉద్యోగులందరికీ అభినందనలు.రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని ఇదే స్ఫూర్తితో సాధిద్దాం.

## రామరాజ్య స్థాపనకు మనమంతా కృషి చేద్దాం

(మొదటి పేజి తరువాయి)

పేర్లతోగ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా ఆ పథకాలను అమలు చేయడం లేదని ఎద్దేవా చేశారు. రైతుల పండించిన పసుపు పంటకు ప్రస్తుతం 14 వేల ధరను ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. ఇప్పటివరకు చెరుకు రైతులను కూడా గత ప్రభుత్వంతో పాటు ఈ ప్రభుత్వం కూడా మోసం చేస్తున్నదని కాంగ్రెస్ ప్రభుత్వం చక్కెర ఫ్యాక్టరీ ది ఊసే లేదని అన్నారు .ఇప్పటికి బి.ఆర్.ఎస్, కాంగ్రెస్ వాళ్ల మాటలు విని రైతులు మోసపోయారని పసుపు బోర్డు ప్రవేశపెట్టి రైతులను ఆదుకుంటున్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని పసుపు రైతుల కు పూర్వ వైభవం మోదితోనే సాధ్యమవుతుందన్నారు. అభివృద్ధి చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక ఈ పార్టీ నాయకులు కుర్లుకుంటున్నారని అన్నారు. దేశంలో పసుపు విస్తీర్ణం తగ్గిందని చేతకాని ప్రభుత్వాలు అంటున్నాయన్నారు .ప్రస్తుత తరుణంలో పసుపు విస్తీర్ణం పెరిగి దానికి తగ్గట్టుగా ఎగుమతులు పెరిగాయని అన్నారు. అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు గది లేదు , అలాగే గల్ఫ్ కార్మికుల సంక్షేమాన్ని కూడా మరిచారని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎనిమిదేళ్ల నుండి మహిళ సంఘాల సభ్యులకు సబ్సిడీ రుణాలు ఇవ్వలేదని మోడీ ప్రభుత్వం రుణాలను అందించి వారిని ఆదుకున్నది అన్నారు. రైతుబంధు పథకాన్ని రైతులకు సరిగా అందించకుండా కిస్తుల ప్రకారం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ సమావేశంలో మోర పెల్లి సత్యనారాయణ రావు, వెంకటరమణ ,చెట్టుపల్లి సుఖేందర్ గౌడ్ ,యాదగిరి బాబు ,గద్దె భూమయ్య ,రుద్ర శ్రీనివాస్ ,బింగి వెంకటేష్, కౌన్సిలర్లు మాడవీని నరేష్, పెండెం గణేష్ ,కస్తూరి లక్ష్మీనారాయణ ,తిరుమల వాసు ,ఆకుల రంజిత్ ,జక్కుల జగదీశ్వర్ ,ఆకుల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో చైర్మన్ పై అవిశ్వాసం వీగేనా? నెగ్గేనా?

**- అవిశ్వాసానికి అనుకూలంగా 10 మంది డైరెక్టర్లు... - అవిశ్వాసం పై ముత్తారంలో కొనసాగుతున్న ఉత్కంఠ**

**సూర్య ముత్తారం**

ముత్తారం సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజి రెడ్డి పై రేపు అవిశ్వాస కొనసాగనుంది. కాకి రెడ్డి పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గేనా? వీగిపోయేనా? అని ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. గత పది సంవత్సరాలుగా సింగిల్ విండో చైర్మన్ గా మండలంలో నియంతల కొనసాగుతున్న రాజిరెడ్డిపై ఏకంగా తన సింగిల్ విండో డైరెక్టర్లే ఆయనపై ఆగ్రహంతో అవిశ్వాసం పెట్టేందుకు పూనుకున్నారు. దీంతో గత 20 రోజుల క్రితం జిల్లా కలెక్టర్ కు సింగిల్ విండో అధికారికి చైర్మన్ రాజిరెడ్డి పై అవిశ్వాసం పెడుతున్నామని తీర్మానాన్ని డైరెక్టర్లు 13 మందిలో 9 మంది తీర్మానాన్ని అందజేయగా ఈ నెల 23వ తేదీన అవిశ్వాసం పై అధికారులు తేదీని ప్రకటించారు. దీంతో రేపు శుక్రవారం మండల కేంద్రాల్లోని సింగిల్ విండో కార్యాలయంలో



సింగల్ విండో డైరెక్టర్ల సమక్షంలో అధికారులు అవిశ్వాస తీర్మానంపై సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశంలో చైర్మన్ రాజిరెడ్డికి వ్యతిరేకంగా ఇప్పటికే 10 మంది సింగిల్ విండో డైరెక్టర్లు సంతకాలు చేయగా అవిశ్వాసం పై మండలంలో ఉత్కంఠ కొనసాగుతుంది. ఏకధాటిగా మండలంలో 10 సంవత్సరాలకు పైగానే సింగిల్ విండో చైర్మన్ గా కొనసాగుతున్న రాజిరెడ్డి ఇటు డైరెక్టర్లను అటు మండల రైతులను తన స్వార్ధం కోసం వాడుకుంటూ ఒక ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలలో పని చేసుకుంటూ తనకు పాలసీలు చేయాలని వేధించేవాడని, ఆ పాలసీల కమిషన్ తో దాదాపు నెలకు రెండు నుంచి మూడు లక్షల వరకు సంపాదిస్తున్నాడని మండలంలోని రైతులు, డైరెక్టర్లు తెలుపుతున్నారు. సింగిల్ విండోలో కూడా రాజిరెడ్డి ఎంత అవినీతికి పాల్పడ్డాడో అని రైతులు చర్చించుకుంటున్నారు. రాజిరెడ్డి భారీ ఎత్తున అవినీతికి పాల్పడ్డాడని ఏకంగా డైరెక్టర్ మద్దెల లక్ష్మి భర్త, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య ప్రజావాణిలో కలెక్టర్ కు ఆ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో రాజిరెడ్డి పై అవిశ్వాసం నెగ్గిన తర్వాత పూర్తిస్థాయిలో అతను చేసిన అవినీతి పై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకునే అవకాశం కనిపిస్తుందని మండలంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## వనదేవతలను దర్శించుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య జూలపల్లి**



మండలంలోని తెలుకుంట గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సమ్మక్క సారలమ్మ వనదేవతల గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు,బెల్లం సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యా లతో సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవార్లను వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దారబోయిన నరసింహం,బొజ్జ శ్రీనివాస్, గండు సంజీవ్,మినుపాల ప్రకాష్ రావు,అంతటి అన్నయ్య, దామోదర్ రావు, సంతోష్ రావు, హన్మంత రెడ్డి, అడువాల తిరుపతి, బొట్ల వెంకటేశ్,కొమ్మ పోచాలు,బండి స్వామి, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ ఛైర్పర్సన్ ను కలిసిన డిడబ్ల్యూ ఓ వాణి శ్రీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా సంక్షేమశాఖ అధికారి గా నూతనంగా నియామకమైన వాణిశ్రీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంతసురేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం జిల్లా పరిషత్ క్యాంప్ కార్యాలయంలో జెడ్పీ ఛైర్పర్సన్ ను కలిసిన డిడబ్ల్యూ ఓ వాణి శ్రీ పుష్పగుచ్ఛం అందజేశారు.

## అనారోగ్యంతో బీజేపీ నాయకుడు రాము మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ కి చెందిన బీజేపీ నాయకులు సమ్మెట రాము గురువారం మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతున్న రాము కరీంనగర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. రాము మృతి పట్ల పలువురు బీజేపీ నాయకులు సంతాపం వెళ్లబుచ్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గద్దేలపై కొలువైన సమ్మక్క సారలమ్మ


**సూర్య జమ్మికుంట**



సమ్మక్క సారక్క జాతరలో భాగంగా జమ్మికుంట పట్టణ పరిధిలో కేశపూర్ గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా బుధవారం సారలమ్మ గద్దెకి చేరుకుంది గురువారం స్థానిక పోచమ్మ గుడి నుండి డప్పు చప్పుళ్ల మేళతాళాలు భారీ ఊరేగింపు నడుమ సమ్మక్కను ఆహ్వానించారు సాంప్రదాయ పూజారులతో పాటు స్థానిక కౌన్సిలర్ పాతకాల రమేష్ సొసైటీ డైరెక్టర్ తిరుపతిరావు నాయకులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు ఊరేగింపు అనంతరం అమ్మవారికి పూజలు జరిపి ప్రతిష్ట చేశారు అనంతరం భక్తులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు

## మల్యాలలో కొలువుదీరిన సమ్మక్క సారలమ్మ





**సూర్య, ఇల్లందకుంట**

తెలంగాణ రాష్ట్ర పండుగ గిరిజన పండుగ అయిన సమ్మక్క సారలమ్మ జాతర ఇల్లందకుంట మండలంలోని మల్యాల గ్రామంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. వనదేవతలైన సమ్మక్క సారాలమ్మ లు పూజలు అందుకుంటూ భక్తులు కోరిన కోర్కెలను తీరుస్తు కోట్లాది ప్రజల కష్టాలను కడతేర్చే కలియుగ దైవాలుగా కీర్తింపబడుతున్నారు. బుధవారం రాత్రి గద్దెపై సారలమ్మ కొలువుదీరగా గురువారం డప్పు చప్పులతో వాయిద్యాల నృత్యాలతో శివసత్తుల పూనకాలతో అమ్మవారి ప్రతిరూపమైన పసుపు కుంకుమలను పూజారులు తీసుకురాగా సమ్మక్క గద్దెకు చేరుకుంది. కొలువుదిరిగిన సమ్మక్క సారలమ్మలను చూడడానికి చుట్టుపక్క గ్రామాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి మొక్కుల అప్ప చెప్పి తల్లుల ఆశీర్వాదం తీసుకున్నారు. జాతరకు వచ్చే భక్తులకు కమిటీ వారు అన్ని సదుపాయాలను కల్పించగా ఇల్లందకుంట ఎస్ఐ రాజ్ కుమార్ పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

## కొలువుతీరిన అమ్మవారు దర్శించుకున్న భక్తులు.

**సూర్య ఓదెల**

ఓదెల మండలంలోని మడక, జీలకుంట, కొలనూర్ గ్రామాల్లో సమ్మక్క సారలమ్మ జాతర ఘనంగా ప్రారంభమైంది. బుధవారం రోజు పగిడిద్దరాజు, సారాలమ్మ లను కోయ పూజారుల ప్రత్యేక పూజలు, ఎదురు కోళ్లు సమర్పించి గద్దెలపై ప్రతిష్టించారు. గురువారం ఉదయం గద్దెపై కంకణం వనం చేరుకోవడం తో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కు చెల్లింపు, ఎత్తు బంగారం సమర్పించారు. గురువారం రాత్రి సమ్మక్క తల్లి ఆగమనంతో పూర్తిస్థాయి జాతర స%శీ%రంబం మొదలైంది. డప్పు చప్పుళ్ళ మధ్య భక్తజన కోలాహాలతో ,శివశక్తుల పూనకాల మధ్య అమ్మవారిని గద్దెపై ప్రతిష్టించారు. జాతర పరిసరాలను స్థానిక తహసిల్దార్ బి యాకన్న స్థానిక ఎస్సై అశోక్ రెడ్డి గురువారం రోజు పరిశీలించి జాతర కమిటీ కి తగు సూచనలు సలహాలు చేశారు. తాగునీరు, హెల్త్ క్యాంప్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జాతర కమిటీ చైర్మన్ దేవిడి శ్యామ్ రెడ్డి ,చందు, స్థానిక నాయకులు కర్రె సంజీవరెడ్డి ,గుండేటి ఐలయ్య యాదవ్, గోపు నారాయణరెడ్డి ,బైరి రవి, ఓదెలు, కుంచం మల్లయ్య భక్తులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**సూర్య ధర్మపురి:**



పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యకు పాడిన సంఘట ధర్మపురి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిన్న నక్కల పేటకు చెందిన బోర్లకుంట రాజన్న (50) మతిస్థిమితం బాగలేక ఇంటి వద్దనే ఉంటాడు. అతని బాగోగులు మృతుని అన్న బోర్లకుంట పెద్ద పోశం చూసుకుంటాడు. గురువారం పెద్ద పోశం కూరగాయలు అమ్మడానికి ధర్మపురి మార్కెట్ కు వెళ్లగా తన తమ్ముడైన రాజన్న తన ఇంటి ముందు పందిరి కింద వెల్లకిలా పడిఉండి ప్రక్కనే క్రిమిసంహారక మందు డబ్బా ఉండటంతో చనిపోవాలని ఉద్దేశంతో క్రిమిసంహారక మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

## భక్తులకు అన్ని రకాల సౌకర్యాల కల్పన

**- జాతర కమిటి చైర్మన్ రాజిరెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



సమ్మక్క - సారలమ్మలను దర్శించుకోవడానికి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల ఏర్పాట్ల కల్పన చేసినట్లు హుజురాబాద్ సమ్మక్క- సారలమ్మ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ మూగల రాజిరెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట సమీపంలోని సమ్మక్క - సారలమ్మ దేవాలయ ఆవరణలో ఆయన మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం మంచినీటి ఏర్పాటుతో పాటు విద్యుత్ దీపాలను, స్నాన ఘట్టాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసులు కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటారని ఆయన తెలిపారు. వివిధ శాఖల అధికారుల సహాయాన్ని తీసుకుంటున్నామని అన్నారు. ఈ సమావేశంలో జాతర ఉత్సవ కమిటీ డైరెక్టర్లు చురుకంటి తిరుపతిరెడ్డి, గాలిబు నరేష్, సొల్లు హైమావతి, వలుగు తిరుపతి, కొలిపాక రమేష్, గడ్డం రాఘవేందర్, మిడిదొడ్డి రాజు, సుంకరి రాజేందర్, ఎర్ర నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, విష్ణు, సురేష్, సుదర్శన్, సంపత్, ప్రణయ్, అచ్యుత్, రమేష్ పాల్గొన్నారు.

## బరువును బట్టి...బంగారం

**-సమ్మక్క-సారక్క కు బెల్లం తూకం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో సమ్మక్క-సారక్క ఉత్సవాలు పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మొక్కలు చెల్లించుకోవడానికి భక్తులు తన బరువుకు తగ్గట్లు బంగారం(బెల్లం) ను ఎత్తు గట్టి గ్రామంలో భక్తులకు పంచుతున్నారు.

## నేడు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి రాక

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో నిర్వహించే సమ్మక్క - సారలమ్మ జాతరలను సందర్శించేందుకు ఈనెల 23వ తేదీ శుక్రవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రానున్నారు. హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట సమ్మక్క జాతరకు, జూపాక, కన్నూరు, కమలాపూర్, మాదన్నపేట, మర్రిపెల్లి గూడెం, మల్యాల, జమ్మికుంట, వావిలాల, తనుగుల, పోతిరెడ్డి పల్లి, వీణవంక, కోర్కల్, చల్లూరు, గంగారం గ్రామాలలో జరిగే సమ్మక్క - సారలమ్మ జాతర లకు ఆయన హాజరై సమ్మక్క - సారలమ్మ దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు.

## సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

**సూర్య- పెద్దపల్లి రూరల్**



మండలం లోని తుర్కల మద్దికుంట గ్రామంలో సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు వనదేవతల గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఎత్తు బంగారంతో మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవార్లను కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నుగిల్ల మల్లయ్య, రాజేందర్ యాదవ్, సయ్యద్ మస్రత్, అంతటి అన్నయ్య గౌడ్, మైనుపాల ప్రకాశ్ రావు, బొడ్డుపల్లి శ్రీనివాస్, అంజన్ రావు, ముత్యాల నరేష్, జగదీష్, ముత్యాల నరేష్, తిరుపతి, అనిల్, స్వామీ, వీరన్న, రాజేశం, అశోక్ పవన్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్కకు ఎత్తు బంగారం సమర్పించిన ఎమ్మెల్యే కౌశిక్

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తన స్వగ్రామమైన వీణవంక మండల కేంద్రంలో గురువారం సమ్మక్క - సారలమ్మ కు బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకున్నారు.

# సీనియర్ సీటీజన్ల సంక్షేమం కోసం కృషి

**- జిల్లా సంక్షేమ అధికారిణి వాణిశ్రీ**

**సూర్య జగిత్యాల**

సీనియర్ సీటీజన్ల సంక్షేమం,వారి సమస్యల పరిష్కారం కోసం సంక్షేమ శాఖ అహర్నిశలు కృషి చేస్తుందని జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారి వాణిశ్రీ అన్నారు. గురువారం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ఆమెను తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ ప్రతినిధులు కలిసి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి మాట్లాడుతూ నిరాదరణకు ,వేధింపులకు గురవుతున్న సీనియర్ సిటీజేన్స్ టోల్ ఫ్రీ నెంబర్.14567 కు ఫిర్యాదు చేయాలన్నారు. తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్



అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా వ్యాప్తంగా జగిత్యాల,కోరుట్ల,మెట్ పల్లి డివిజన్లలో సీనియర్ సిటీజేన్స్ కు చేస్తున్న సేవలను అభినందించారు.ఈ సందర్భంగా ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ వయోవృద్దులను విస్మరిస్తే వారు శిక్షార్హులేనన్నారు. జిల్లా కలెక్టర్ షేఖ్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో జగిత్యాల, ,కోరుట్ల ,మెట్ పల్లి ఆర్డీవోలు సీనియర్ సిటీజేన్స్ కేసుల ను సత్వరం పరిష్కరిస్తున్నందు కు కృతజ్ఞతలు తెలిపారు.నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సంక్షేమ అధికారిణి వాణిశ్రీ కి తమ అసోసియేషన్ అన్ని విధాల సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సీటీజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.సి.హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకూబ్, కోశాధికారి వెలుముల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఆశోక్ రావు, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది పి.సతీశ్ రాజ్, ,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయివేట్ ఆసుపత్రుల నిర్వహణ పై కలెక్టర్ కు సీపీఐ జిల్లా కార్యదర్శి ఫిర్యాదు

**సూర్య జగిత్యాల టౌన్**

జగిత్యాల జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్ నిర్వహణ లోపాల గురించి తెలిసి కూడా జగిత్యాల జిల్లా డిహెచ్ఎంఓ తమ విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించకుండా ప్రైవేట్ హాస్పిటల్ యజమాన్యానికి సహకరిస్తున్నారని సీపీఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ జిల్లా కలెక్టర్ కు గురువారం పిర్యాదు చేశారు. జగిత్యాల జిల్లాలో పలు ప్రైవేట్ హాస్పిటల్ లో నిబంధనలకు విరుద్ధంగా చికిత్సలు జరుగుతున్నాయని, అర్హత లేని డాక్టర్లు కూడా పలు రకాల చికిత్సలు చేసి ప్రజల ప్రాణాలకు ముప్పు జరిగే విధంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. టెక్నికల్ స్టాఫ్ నియమించుకోవలసిన స్థానంలో విద్యార్హతలు లేని స్టాఫ్ ను నియమించుకొని చికిత్సలు చేస్తున్నారని, నిబంధనలు విరుద్ధంగా కేటగిరీల వారిగా కాకుండా ఇష్టాను రీతిగా పేషంట్ల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వ హాస్పిటల్లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు అదే సమయంలో ప్రైవేట్ హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. రోగి సమస్యకు అవసరం లేని వైద్య పరీక్షలు నిర్వహించి ఇష్ట రీతిగా డబ్బులు వసూలు చేస్తున్నారని డాక్టర్ల తీరు పట్ల సురేష్ మండిపడ్డారు. వైద్యాన్ని పూర్తిస్థాయి కార్పొరేట్ సంస్థలుగా మార్చి నిర్వహిస్తున్న హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోకుండా డిహెచ్ఎంఓ వారికే సహకరిస్తూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రులు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వెన్న సురేష్ డిమాండ్ చేశారు.

## పలు సమస్యల పరిష్కారానికై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన అంగన్వాడీలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలో గల అంగన్వాడీ టీచర్లు వారి సహాయకులు ఎం ఎల్ సి జీవన్ రెడ్డిని కలిసి అంగన్వాడీ, అంగన్వాడీ టీచర్ల సహాయకుల ఒక పరిష్కరించాలని కోరారు. గత సంవత్సరం డిసెంబర్ సమ్మె నిర్వహించిన సమయం నుండి ఈ సంవత్సర ఫిబ్రవరి కలిపి మూడు నెలలు జీతభత్యాలు రాలేదని, కనీసం మాట ఇచ్చిన తీరుగా సమ్మె కాలపు వేతనం కూడా రాలేదని, ఆరోగ్యలక్ష్మి బిల్లులు సరియైన కాలానికి అందక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, ఎలక్షన్ల సమయంలో నిర్వహించిన పనులకు ఇవ్వాల్సిన గౌరవ వేతనం కూడా అందలేదని, అలాగే అంగన్వాడి కేంద్రం నిర్వహించే గదులకు గత ఆరు నెలల నుంచి కిరాయి చెల్లింపులు కాలేదని తమ సమస్యలను విన్నవించుకున్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26000 గా నిర్ణయించి ఈపీఎఫ్ పరిధిలోకి తీసుకువచ్చి ఉద్యోగ భద్రతను కల్పించాలని, ఆరోగ్య భద్రత కింద అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షలు వారి సహాయకులకు ఒక లక్ష రూపాయలు కేటాయించి వెంటనే జీవో అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి లోతుగా తీసుకెళ్లడంలో అంగన్వాడీల పాత్ర ఎంతైనా ఉందని ప్రభుత్వ పథకాలకు ప్రజలకు మధ్య వారధిలా పనిచేసే అంగన్వాడీలను గుర్తించి అదనపు పని భారాన్ని తగ్గించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి తెలియచేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి త్వరితగతిన సంబంధిత శాఖ మంత్రి కి తెలియజేసి పరిష్కరింపచేస్తానని హామీ ఇచ్చారు.

## పసిపాప గుండెకు అండగా ఎమ్మెల్యే ఇచ్చిన మాట ను నిలబెట్టుకున్న మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**




జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన చిలువేరి నరేష్-శరణ్య దంపతుల నాలుగు నెలల పాప గుండెకు రంధ్రం తో బాధపాటుతున్న నేపథ్యంలో పాప గుండె ఆపరేషన్ నిమిత్తం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దంపతులు వారి ఇంటికి వెళ్లి లక్షరూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా అయన ఆపరేషన్ కు అయ్యే వరకు దగ్గరుండి చూసుకొంటానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే అని పలువురు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కొడిమ్యాల మండల ప్రజలు అభినందించారు. గత కొన్ని రోజుల క్రితం పాప ఆరోగ్య పరిస్తితి తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తా అని మాట ఇచ్చారు.ఈ రోజు పాప కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలను అందించారు.ఈ కార్యక్రమం లో పిసిసి రాష్ట్ర కార్యదర్శి గోగూరి మహిపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలివేరి నారాయణ గౌడ్, మాజీ డిసిసిబి డైరెక్టర్ గుడి మల్లికార్జున్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు జామల్పూరి రాజేశ్వరి రాజేందర్, నాయకులు కొండూరి రాజు,కంచర్ల రవి, జితేందర్ రెడ్డి, పాశపు కిషన్ రెడ్డి, మారుపాక రాజు, మంద శ్రీను,సురేందర్ రెడ్డి, సాయి,రంజిత్, కళ్యాణ్,సన్నీ, తదితరులు పాల్గొన్నారు.


## సెక్టోరల్ అధికారులకు శిక్షణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రాబోయే పార్లమెంట్ ఎన్నికలు-2024ను దృష్టిలో ఉంచుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమీకృత భవనంలో గల సమావేశ మందిరంలో కోరుట్ల, జగిత్యాల్, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్లకు చెందిన సెక్టోరల్ అధికారులకి ఎన్నికల విధులు విధానాల గురించి శిక్షణ ప్రారంభమైంది. కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష గారి ఆదేశానుసారం అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కోరుట్ల రిటర్నింగ్ అధికారి రాజేశ్వర్, రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనర్ డాక్టర్ పడాల తిరుపతి పాల్గొని సెక్టరు అధికారుల విధివిధానాలు చేయదలచినవి, చేయకూడనవి ఎన్నికల కమిషన నియమావళి అనుసరించి నడుచుకోవాలని తమకు కేటాయించిన సెక్టర్ పరిధిలో గల పోలింగ్ స్టేషన్లో పరిశీలించి కనీస వసతులు, వల్నారబిలిటీ మ్యాపింగ్, ఎన్నికల ప్రవర్తన నియమావళి పట్ల, ఉన్నతాధికారులతో సమాచార లోపం లేకుండా సెక్టార్ మ్యాపింగ్ తో పాటుగా రూటు రూట్ ప్లాన్ తదితర అంశాలతో పాటుగా సమగ్ర నివేదికను రెండు రోజుల్లో రిటర్నింగ్ అధికారులకు అందించాలని పేర్కొన్నారు. ఎలాంటి అనుమానాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని, సెక్టార్ ఆఫీసర్ మాన్యువల్ ను పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత పేర్కొన్నారు.







## దేశభక్తి,సమాజ సేవలో స్కాట్స్ పాత్ర కీలకం

**- రాయికల్ ఎస్సైటి.అజయ్**

**సూర్య,రాయికల్**



దేశభక్తి,సమాజ సేవలో స్కాట్స్ పాత్ర కీలకం అని, విద్యార్థులను సుశిక్షితులుగా తీర్చిదిద్దడానికి స్కాట్స్ అండ్ గైడ్స్ ఉపయోగపడుతుందని, క్రమశిక్షణ కూడా అలవడుతుందని,సమాజ నిర్మాణంలో స్కాట్స్ పాత్ర కీలకమని రాయికల్ ఎస్సై టి.అజయ్ అన్నారు.స్కాట్స్ అండ్ గైడ్స్ ఉద్యమ రూపకర్త బెడెన్ పావెల్ జయంతి వేడుకలను పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ స్కాట్ శిక్షణను విద్యార్థులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతూ స్కాట్ శిక్షణ ద్వారా విద్యార్థులలో చిన్నప్పటినుంచి దేశభక్తి, దైవభక్తి, క్రమశిక్షణ, సామాజిక సేవ అలవడుతుందని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన భిన్నత్వంలో ఏకత్వం మూకీ అభినయం,పిరమిడ్స్ ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్,అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్,స్కాట్ శిక్షకుడు తీగుల్ల గోపాల్ రెడ్డి, స్కాట్ విద్యార్థుల బృందం,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగ నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామీ కల్యాణం

**- పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామీ దేవాలయంలో గురువారం రోజు స్వామీ వారి కల్యాణం ఆలయ ఈవో వడ్లూరి అనూష, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,తహసీల్దార్ రాజమణి, ఎంపీడీవో స్వరూప, ఆలయ కమిటీ ఛైర్మన్ సత్యనారాయణ రావు,అదికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, వేద పండితులు,భక్తులు పాల్గొన్నారు.మండలం లోని పలు గ్రామాల ప్రజల తో పాటు దూర ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు తరలి వచ్చి స్వామీ వారిని దర్శనం చేసుకున్నారు. ఎస్సై సందీప్ ఆధ్వర్యం లో బందోబస్తు నిర్వహించారు. మండల వైద్య అధికారి పరమేశ్వరి ఆధ్వర్యం లో భక్తులకు వైద్య సేవలను అందించారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎంపీ అరవింద్ కు వినతి

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల మున్సిపల్ విలీన గ్రామమైన యకీన్ పూర్ గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ఆవరణలో గ్రామ ప్రజలందరి సౌలభ్యం కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు ఎల్లాల నారాయణరెడ్డి ,భాజపా పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, సీనియర్ నాయకులు మామిడి మల్లేశం గురువారం ఎంపీ ధర్మపురి అరవింద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని పురాతన ఆలయమైన ఈ మల్లికార్జున స్వామి దేవాలయం శిథిలవస్థకు చేరుకున్నందున నూతన ఆలయం నిర్మిస్తున్నామని ఇట్టి ఆలయం సమీపంలో ప్రజలందరి సౌలభ్యం కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు ఎంపీ నిధులు కేటాయించాలని గ్రామ ప్రజల పక్షాన విజ్ఞప్తి చేశారు.

# ఆరు నెలల్లో జగిత్యాల యావర్ రోడ్డు విస్తరణ

## - రోడ్ల విస్తరణకు ప్రజలు సహకరించాలి - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

ఎన్నో యేండ్లుగా పెండింగ్ లో ఉన్న జగిత్యాల యావర్ రోడ్డు విస్తరణ ఆరు నెలల్లో చేపడుతామని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని ఎల్ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి రోడ్డుకు కలిపే లింకు రోడ్డు నిర్మాణ పనుల కోసం మున్సిపల్ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. జగిత్యాల పట్టణంలోని మాస్టర్ ప్లాన్లో ఆమోదించిన ఎల్ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి కి వెళ్లే 60 ఫీట్ల రోడ్డు వెడల్పు సంబంధించిన అంశాలపై స్థానిక మున్సిపల్ అధికారులతో కలిసి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అంతర్గాం నుండి వచ్చే వాహనాలను మళ్లించేందుకు ఎల్ఎల్ గార్డెన్ మీదుగా స్వామి గుట్ట రోడ్డు కలిపేందుకు గతంలోనే మాస్టర్ ప్లాన్ రూపొందించుకోవడం జరిగిందని తెలిపారు. ఎల్ ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామీ లింక్ రోడ్డు విస్తరణకు మార్కింగ్ చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎల్ఎల్ గార్డెన్ నుండి మాస్టర్ ప్లాన్ లో భాగంగా రోడ్డు



విస్తరణకు ఆమోదం లభించినప్పటికీ విస్తరణ పనుల్లో జాప్యం జరిగిందన్నారు. లింకు రోడ్డు నిర్మాణ పనులకు సుమారు 10 కోట్ల అవసరమవుతాయని ఈ రోడ్డును ఆర్ అండ్ బికి బదిలీ చేస్తే రోడ్డు నిర్మాణ భారం మున్సిపల్ పై తగ్గుతుందన్నారు..యావర్ రోడ్డుపై ట్రాఫిక్ తగ్గించేందుకు బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టామని కరీంనగర్ రోడ్డు నుండి గొల్లపల్లి రోడ్డు వరకు ఇరువైపులా డబుల్ రోడ్డు నిర్మించామన్నారు. గొల్లపల్లి రోడ్డు నుంచి రాజీవ్ గాంధీ విగ్రహం వరకు ధర్మపురి రోడ్డులో సింగల్ రోడ్డు ఉందని, బైపాస్ రోడ్డు అభివృద్ధి కోసం సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద కేంద్రం రు.14 కోట్లు కేటాయించాలనే ప్రతిపాదనలు సీఎం రేవంత్ రెడ్డి ఆర్ అండ్ బి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. జగిత్యాల భవిష్యత్తు అవసరాల దృశ్య యావర్ రోడ్డు విస్తరణ ఆవశ్యకమని కాంగ్రెస్ ప్రభుత్వం యావర్ రోడ్డు విస్తరణ చేసేందుకు దృఢ సంకల్పంతో ఉందన్నారు. యావర్ రోడ్డు విస్తరణకు నిధులు అవసరమని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు. మాస్టర్ ప్లాన్ లో ఆమోదం పొందిన యావర్ రోడ్డు 100 ఫీట్ల రోడ్డు విస్తరణ చేపడతామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయే వారికి పరిహారం చెల్లించడం లేదా పరస్పర అంగీకార ఒప్పందంతో విస్తరణ పనులు చేపడుతామన్నారు. ఆరు నెలల్లో ఎల్ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి లింకు రోడ్డు నిర్మాణం పూర్తి చేపట్టడం, జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ రోడ్డు నుండి ధర్మపురి రోడ్డు రాజీవ్ గాంధీ విగ్రహం వరకు రోడ్డుకిరువైపులా డబుల్ రోడ్డు పనులతో పాటు, యావర్ రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, వయోజనుల దరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్ కలెక్టర్ ఆడిటోరియంలో స్వీప్ కార్యక్రమం లో భాగంగా మెంటర్స్ అండ్ క్యాంపస్ అంబాసిడర్లకు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. కళాశాలల్లో తోటి విద్యార్థులకు ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించాలని చెప్పారు. ఓటు హక్కు నమోదు, వినియోగంపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం తరపున సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఈ సర్టిఫికెట్లతో ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రతి ఇంటికి ఓటరు స్లిప్పులు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో అందరూ ఓటు హక్కు వినియోగించుకోలేకపోతున్నారని, ఇది దురదృష్టకరమని తెలిపారు. ఓటింగ్ శాతం కూడా పెరిగేలా అధికారులు చూడాలని సూచించారు. యువతతోనే సమాజంలో మార్పు వస్తుందని, అన్ని అంశాల్లో ప్రజలను చైతన్య వంతులను చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యత, వివిధ అంశాలపై పలు కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు మాట్లాడారు. క్విజ్ పోటీలతోపాటు పలు అంశాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి రవీందర్, మైనింగ్ శాఖ ఏడి రామాచారి, ఎన్ వై కే కోఆర్డినేటర్ రాంబాబు వివిధ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా సమ్మక్క సారక్క జాతర ఉత్సవాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద జాతరగ సమ్మక్క సారక్క జాతర ఖ్యాతి పొందినదని, కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్ మైదానంలో జాతరను తలపించే విధంగా ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ నమ్మక్క సారక్క మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను శాస్త్రోత్తంగా ప్రారంభించారు. ప్రారంభానికి ముందు వారు సమ్మక్క - సారక్క చిత్రపటానికి పూజ కార్యాక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి సమ్మక్క సారక్క నీవే మా దైవం - నీవే మా రక్ష. వచ్చావమ్మ సమ్మక్క - వచ్చావమ్మ సారక్క తదితర నృత్యాలు ప్రత్యేక ఆకర్శనగా నిలిచాయి. కోయ దొర వేశంలో విచ్చేసిన విద్యార్థి విభజించిన సమ్మక్క సారక్క మహోత్సవం ప్రత్యేక ఆకర్శనగా నిలిచినవి. సుమారు 300 మంది విద్యార్థులు వివిధ సాంప్రదాయ దుస్తులలో విచ్చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారిణి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎరువుల విక్రయ కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారిణి బి వాణి గురువారం తనిఖీ చేశారు. అందులో భాగంగా విక్రయ కేంద్రాల యజమానులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరు స్టాక్ బోర్డ్ దుకాణాలలో ఏర్పాటు చేసి ఎరువుల క్రయ విక్రయాల వివరాలు నమోదు చేయాలన్నారు. లైసెన్స్ కాఫీలని విక్రయ కేంద్రాలలో ప్రదర్శనగా గోడకు అమర్చాలన్నారు. విక్రయించే ఎరువులకు సంబందించిన O ఫామ్‌లను తమ లైసెన్స్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ధరల పట్టిక ప్రతి రైతుకి కనిపించే విధంగా అమర్చాలని తెలిపారు. ప్రతి రోజు ఎరువుల నిల్వలను, రోజు వారి అమ్మకాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ఎంఆర్పి ధరలకు మించి ఎరువులను అమ్మరాదన్నారు. ఎరువుల అమ్మకాలను ఈ పాస్ , బయో మెట్రిక్ పద్ధతిన విక్రయాలు జరపాలన్నారు..స్టాక్ గణన లు స్టాక్ రిజిస్టర్ లో, ఈ పాస్ లో గోదాం లోని భౌతిక రూపం లో ఒక దానితో ఒకటి సరిపోవాలన్నారు. ప్రతి నెలలో 15 వ రోజు 30 వ రోజున క్రయ విక్రయాల వివరాలు జిల్లా కార్యాలయం లో సమర్పించాలని తెలిపారు. ఎరువుల విక్రయ నిబంధనలు అతిక్రమించిన వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యసాయాధికారి బి.వినీల వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతలు చేసిన అసత్యపు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### - బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్ మీద, కాంగ్రెస్ నేతలు అనవసరమైన టువంటి అసత్యపు వ్యాఖ్యలు చేయడం జరిగిందని, కాంగ్రెస్ నేతలు చేసిన అసత్యపు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. గురువారం నగరంలో ఒక హెూటల్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసింది బోయినపల్లి వినోద్ కుమార్ పార్లమెంట్ వేదికగా కేంద్రంలో అధికారంలో బిజెపి ప్రభుత్వాన్ని గొంతెత్తి నినదించి కోట్లాది రూపాయల నిధులను తీసుకువచ్చారని గుర్తు చేశారు. వినోద్ కుమార్ పై ఒక్క అవినీతి మరకలేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి నేటికీ ఎంపీ అభ్యర్థి ఎవరో తెలియక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోందని ఎద్దేవా చేశారు. దమ్ముంటే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎవరు ఇప్పుడే తేల్చాలని సవాలు విసిరారు. బి ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్ల పై ఉక్కు పాదం మోపుతున్నది పోలీసులు కాదని కాంగ్రెస్ పార్టీ కనుసన్నల్లో పోలీసు యంత్రాంగం పనిచేస్తుందని ఆరోపించారు. కార్పొరేటర్ల పై చర్యలు కాంగ్రెస్ పార్టీ కక్ష సాధింపు చర్యలేనని అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటల్లోనే స్పష్టంగా అర్థమవుతుంది ఈ కేసులన్నీ కూడా కుట్రపూరితంగా వచ్చినటువంటి కేసులే అని, ఇంకా పదిమంది వరకు అరెస్టు చేయిస్తాం అని కాంగ్రెస్ నేతలు ఎలా చెబుతారని వారు ప్రశ్నించారు. మీకు అరెస్టులతో సంబంధం లేకపోతే అంత కరెక్ట్ గా ఇంకా పదిమంది ఉన్నారు వారిని మేం అరెస్ట్ చేపిస్తాం చెప్పి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. వినోద్ కుమార్ పేరు మీరు తీసే నైతిక హక్కు కాంగ్రెస్ కు లేదన్నారు. ఖబర్దార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా అసత్య ఆరోపణలు చేసి ఒక మంచి ప్రజానాయకుని మీద బురదజల్లేటువంటి ప్రయత్నం చేస్తే సూర్యుని మీద ఉమ్మేసినట్టేనన్నారు. వారి ఇలాంటి అసత్యాలు ప్రచారం చేయడం మానుకోవాలని హితువు పలికారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని కాంగ్రెస్ బిజెపి నాయకుల భరతం పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కలర్ సత్తన్న గౌడ్, కెమసారం తిరుపతి, పున్నం అనిల్ గౌడ్, తులా భాస్కరరావు, పూదరి రాజేశ్వరి గౌడ్, నార్ల అశోక్, శ్రీరాముల రమేష్ మున్న, గర్శకుర్తి విద్యాసాగర్ తదితరాలు పాల్గొన్నారు.

## నేడు సమ్మక్కను దర్శించుకొనున్న మంత్రి పొన్నం

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో కొనసాగుతున్న సమ్మక్క - సారలమ్మ జాతరలో సమ్మక్క సారలమ్మల మొక్కులు చెల్లించుకొనేందుకు శుక్రవారం రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ లు హాజరవుతున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి తెలిపారు.

## అగ్ని ప్రమాద కుటుంబాలకు మాజీ ఎంపీ ఆర్థిక సహాయం

### - డబ్బులు అందించిన స్థానిక కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



42వ డివిజన్ ఇంద్రనగర్ లో రెండు రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో 30 పూరి ఇండ్ల కుటుంబా లకు మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఇచ్చిన హామీ మేరకు లక్షన్నర రూపాయిలను గురువారం 42 డివిజన్ కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావు అర్హులు అయిన వారిని గుర్తించి అందజేయడం జరిగింది. ఇదే విధంగా అక్కడే నివసిస్తున్న వాళ్ళందరికీ మళ్ళీ అక్కడే నివాసం ఎర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ తో మాట్లాడి నివాసం ఉండే విధంగా ప్రయత్నం చేస్తామని మాజీ ఎంపీ వినోద్ కుమార్, మేయర్ సునీల్ రావు, డివిజన్ కార్పొరేటర్ వనజ అశోక్ రావు హామీ ఇచ్చారు.

## చందుర్తి కి ఎంపీ నిధులు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రానికి అభివృద్ధి పనుల నిమిత్తం 37 లక్షల 65 వేల రూపాయలు సీసీ రోడ్డు మరియు సిసి డ్రైనేజి గురించి అలాగే చందుర్తి గ్రామ మాల సంఘానికి ఐదు లక్షలు మరియు మాదిగ సంఘానికి ఐదు లక్షలు మరియు శివాజీ విగ్రహ గద్దె వద్ద హైమాస్ లైట్, బాలవేణి శ్రీనివాస్ ఇంటి నుండి మర్రి లక్ష్మి రాజ్యం పొలం వరకు సైడ్ డ్రెయిన్ గురించి 27 లక్షలు మంజూరు చేసిన ఎంపీ బండి సంజయ్ కి చందుర్తి గ్రామ బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ అతి పెద్ద మొత్తంలో చందుర్తి మండల కేంద్రానికి దాదాపు 80 లక్షల వరకు అడగగానే మండల కేంద్ర అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేసిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కి మరియు నిధుల మంజూరు కి కృషిచేసిన జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ కి ధన్యవాదాలు తెలియజే యడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి వేములవాడ కన్వీనర్ మార్త సత్తయ్య మరియు మండల అధ్యక్షుడు పోన్నెట్టి రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి చిర్రం తిరుపతి, నాయకులు లక్కర్స్ శశి కుమార్, కార్ప్కరు సురేష్, మేడిశెట్టి శ్రీహరి, లింగాల వెంకటేష్, సిరికొండ తిరుపతి, సిరికొండ లవన్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితునికి అండగా నిలిచిన తోటి స్నేహితులు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం శ్రీరాముల పేట గ్రామానికి చెందిన కోల సంతోష్ అనే యువకుడు గత నెల రోజుల క్రితం ట్రైన్ యాక్సిడెంట్ లో మరణించాడు. విషయం తెలుసుకున్న 2010 వ సంవత్సరంలో 10 వ తరగతి చదువుకున్న తోటి స్నేహితులంతా కలిసి గురువారం తోటి స్నేహితుని కుటుంబాన్ని పరమర్శించి, వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ. 41,000 అందించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు సదానందం, మారుతి, శంకర్, రఘు, కుమార్, ప్రసాద్, సుధాకర్, రాము, భాస్కర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# మధ్య మానేరు నుండి అనంతగిరి జలశయంలోకి ఎత్తిపోతలు ప్రారంభించాలి

## - మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్

**సూర్య, ఇల్లంతకుంట**

మధ్య మానేరు నుంచి అనంతగిరి జలాశయంలోకి ఎత్తిపోతలు ప్రారంభించి అన్నపూర్ణ ద్వారా మండలంలోని రైతంగానికి సాగు నీరు అందించాలని మాంకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కరీంనగర్ మాజీ ఎంపి బోయి నపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ కలిసి మాట్లాడారు. పంట పొలాలు ఎండుతున్న పట్టించుకోకుండా ఉన్నా రని, రైతులు ఆగమైపోతున్నారనే ఎండిన పంట పొలాలను పరిశీలిస్తే, గత నెల రోజుల క్రితం ఇల్లంతకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆర్భాటంగా ప్రెస్ మీట్ పెట్టి మూడు రోజుల్లో అనంతగిరి రిజర్వాయర్ లోకి నీళ్లు ఎత్తిపోసి కాల్వల ద్వారా, అనంతారం



చెరువులోకి నీళ్లు విడుదల చేస్తామని చెప్పారని ,మూడు రోజులకే నీళ్లిస్తామని చెప్పినోళ్లుముప్పై రోజులు అవుతున్న ఎందుకు నీళ్లు విడుదల చేయించడం లేదని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఎన్నడూ కూడా బిక్కవాగు ను ఎండనివ్వలేదని, ఎన్ని ఇబ్బందులు ఎదురైన అనంతారం ప్రాజెక్టు లోకి అన్నపూర్ణ రిజర్వాయర్ ద్వారా నీళ్లు ఎత్తిపోయించి బిక్కవాగు లోకి నీళ్లను విడుదల చేయడం జరిగిందని, దీంతో పాటు కాల్వల ద్వారా కూడా నీళ్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అనంతగిరి రిజర్వాయర్ డెడ్ స్టోరేజీకి చేరిందని మధ్యమానే రులో 14 టీఎంసీల నీళ్లు నిల్వ ఉన్నట్లు తెలుస్తోందని స్థానిక ఎమ్మెల్యే రైతుల పరిస్థితిని అర్థం చేసుకుని అనంతగిరి అన్నపూర్ణ రిజర్వాయర్ లోకి 2 టీఎంసీల నీళ్లను ఎత్తిపోసే విధంగా అధికారులు, ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కరించా లన్నారు. ఈ సమావేశంలో జడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు,ప్యాక్స్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, ఎంపిటిసి ఓగ్గు నర్సయ్య యాదవ్, మీసారగండ్ల అనీల్ కుమార్, ఉస్మాన్, మధు, అశోక్, తదితరులు వున్నారు.

# పలు గ్రామాల్లో ఉపాధి హామీ పనుల పరిశీలించిన ఎంపీడీవో



**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలములో మల్కాపూర్, అనంతపల్లి. కోరేం ,తడగొండ గ్రామల లోని నర్సరీ సందర్శన ,ఉపాధి పనులు ఎంపిడిఓ జయశిల పరిశీలించి కూలీలకు అవగాహన కల్పించరు. అంగన్ వాడి కేంద్రముల సందర్శన మిడ్డే మిల్స్, పిల్లల హాజరు శాతము పై అవగాహన డ్రీంకింగ్ వాటర్ సమస్య నివారణ కొరకు. పారిశుద్యం పై అవగాహనా కల్పించి సలహాలు ఇచ్చారు. ఎంపీడీవో జయశిల తో పాటు ఈజీఎస్ ఏపీవో సబితా,కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# పాఠశాలకు వాటర్ ప్లాంట్ అందజేత

## - ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఉమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ జనరల్ సెక్రెటరీ జమునారాణి

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని సుద్దాల ప్రభుత్వ పాఠశాలకు ఉమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ యూకే ఆధ్వర్యంలో రూ. 1.50 లక్షల విలువగల మినరల్ వాటర్ ప్లాంట్ ను



అందజేసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ జనరల్ సెక్రటరీ జమున రాణి మాట్లాడుతూ.. పాఠశాలలో చదివే పిల్లల కోసం సేఫ్ డ్రింకింగ్ వాటర్ స్కీమ్ లో భాగంగా వాటర్ ప్లాంట్ ను అందించామన్నారు. శుద్ధజలంతో పిల్లల ఆరోగ్యంగా ఉంటారని, విద్యార్థులకు తాగునీటి సమస్య తీర్చిన సంస్థకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజులా దేవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధి ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీ కాశవేణి మమత,మాజీ సర్పంచ్ దేవలక్ష్మి, నాగరాజు,విజయ్,ఆంజనేయులు కాశావేని మహేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 9న లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

**సూర్య సిరిసిల్ల టౌన్**

మార్చి 9న సిరిసిల్ల జిల్లా కోర్టులో జరిగే మెగా లోక్ అదాలత్ ను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జడ్జి ప్రేమలత కోరారు. సిరిసిల్ల కోర్టు ఆవరణలో ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా జడ్జి,జిల్లా లోక్ అదాలత్ చైర్మన్ ప్రేమలత మాట్లాడుతూ మార్చి 9న జరిగే మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాజీ మార్గం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. యాక్సిడెంట్లు, భూసమస్యలు, భార్యా భర్తల సమస్యలన్నీ లోక్ అదాలత్ లో పరిష్కరింపబడతాయని వారు అన్నారు.

# నూతన హాస్పిటల్ ను ప్రారంభించిన మాజీ ఎంపీ



**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్లలో నూతనంగా ఏర్పాటు చేసిన సురభి హాస్పిటల్ ను మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ప్రారంభించారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని వాసవి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సురభి హాస్పిటల్ ను ఈరోజు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్,మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమా చేతుల మీదుగా ప్రారంభించారు.నేటి నుండి సిరిసిల్ల పట్టణ ప్రజలకు డాక్టర్ అమరేందర్ రెడ్డి న్యూరాలజీ తమ అమూల్యమైన సేవల్ని అందించనున్నారు. అధునాతనమైన ల్యాబ్ తో అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేసిన సురభి హాస్పిటల్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ అభినందించారు.

# భక్తి పారవశ్యంతో పులకించిన భక్తులు

## - సమ్మక్క రాకతో పోటెత్తిన భక్తులు

**సూర్య, హుజురాబాద్**

కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమై ఉన్న సమ్మక్క - సారక్క దేవతలు గద్దెల మీద ఉండడంతో భక్తులు తమ మొక్కలు తీర్చుకోవ డం కోసం తండోపతండా లుగా



వచ్చి అమ్మవారిని చూసి భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద సమ్మక్క - సారలమ్మ జాతర భక్తులతో కిటకిటలాడింది. పట్టణంలోని తెనుగువాడ లో ఉన్న మారలమ్మ దేవాలయం నుండి బుధవారం రాత్రి సారలమ్మ గద్దెకు రాగా గురువారం పెద్ద పాపయ్య పల్లె గ్రామ శివారులోని చీమల గుట్ట నుండి కోయ పూజారులు సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించి శివసత్తుల పూనకాల మధ్య ఊరేగింపుగా నృత్యాలు చేస్తూ గుట్ట వద్ద గల సమ్మక్క గద్దెకు తీసుకొని వచ్చారు. సమ్మక్క తల్లి గద్దెకు రావడంతో భక్తులు ఒక్కసారిగా ఆమెను దర్శించుకోవడానికి పోటేత్తారు. సమ్మక్క - సారలమ్మలు పగడిద్ద రాజులను దర్శనం చేసుకుని మొక్కులు భక్తుల అప్ప చెప్తున్నారు. పలువురు భక్తురాలు పూనకాలతో ఊగిపోతుండగా వారి బంధువులు, కుటుంబ సభ్యులు వారిని అమ్మ కు ఏం కావాలో చెప్పాలని కోరుతున్నారు. మరి కొంతమంది భక్తులు ఎదురు కోళ్లు ఇస్తున్నారు. గత సమ్మక్క జాతరకు వచ్చిన భక్తులు తమ కోరికలు తీరడంతో కేశఖండనలు ఇస్తున్నారు. భారీగా వస్తున్న భక్తులను ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు జాతర కమిటీ ఏర్పాటు చేసింది. వైద్య ఆరోగ్య, పోలీస్, దేవాదాయ, మున్సిపల్, విద్యుత్ శాఖలకు చెందిన సిఐ బొల్లం రమేష్, డాక్టర్ చందు, ఈవో సుధాకర్, కమిషనర్ సమ్మయ్య, ఎస్ఈ గంగాధర్, డిఈ లక్ష్మారెడ్డి, ఏఈ శ్రీనివాస్ గౌడ్, కిషన్ రావులతో పాటు తమ సిబ్బంది ద్వారా సేవలు అందిస్తున్నారు. సినీ, రంగస్థల కళాకారులు పంజాల రామనారాయణ గౌడ్, విష్ణు దాస్ గోపాల్ రావులు తమ వ్యాఖ్యానాలతో భక్తులకు సమాచారం అందిస్తున్నారు.




# గిరిజన జాతరకు సెలవులు ప్రకటించాలి



**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణంలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అధ్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ తెలంగాణ కుంభమేళా గా ప్రసిద్ధిగాంచిన సమ్మక్క,సారలమ్మ మేడారం జాతర ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు జరగనున్న ఈ జాతరకు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే అతి పెద్ద తెలంగాణ కుంభమేళాకి విద్యార్థులకు సెలవులు ఇవ్వకపోవడంతో వారి కుటుంబాలు ఈ జాతరకు వెళ్ళలేకపోతున్నారనీ, దీనిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు సెలవులను ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.ఈ పండుగ భారతీయ సంస్కృతి విలువలు, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని సమ్మక్క,సారలమ్మ జీవితాలు స్ఫూర్తిదాయకమని, అన్యాయాలకు,దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వారు సాగించిన పోరాటం నేటికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్. కొలనురి కరుణా కర్, నాయకులు నరేష్,జగన్, నవీన్,విద్యార్థులు మణిసాయి, కార్తీక్, ప్రశాం త్, పవన్, శివతేజ, అభిషేక్, అభినయ్, శన్వాజ్, అభిరామ్, అఖిల్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# వన దేవతల జాతర ఉత్సవాల్లోమాజీ ఎంపీ, ఎమ్మెల్యే లు





**సూర్య,ఇల్లంతకుంట**

మండల కేంద్రంలో వన దేవతలైన సమ్మక్క-సారక్క జాతర ఉత్సవాలకు కరీంనగర్ మాజీ ఎంపి బోయిన పల్లి వినోద్ కుమార్,మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కరీంనగర్ మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమలు కలిసి హాజరయ్యారు. అమ్మవార్లకు మొక్కులు సమర్పించారు. జాతర ఉత్సవాలకు వచ్చే భక్తుల దాహార్తి తీర్చడానికి ఏర్పాటు చేసిన త్రాగునీటి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య ,పీఏసీఎస్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, కో ఆప్షన్ సభ్యుడు సలీం,గజ్జెల రాజశేఖర్, జక్కుల నాగరాజు యాదవ్,ఎంద్ర చందన్, అంతగిరి అశోక్, అంతగిరి భాస్కర్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్‌కు మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం

**సూర్య,ఇల్లంతకుంట**

మండల కేంద్రమైన ఇల్లంతకుంట కు చెందిన రొడ్డ శ్రీకాంత్ గత 5 నెలల క్రితంనుండి అనారోగ్యం బారిన పడ్డ విషయం తెలుసుకున్న పెద్ద లింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గోడిశెల జితేందర్ హైద్రాబాద్ ఆసుపత్రి లో పరమార్శించి రూ.5 వేలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆసుపత్రి లోఏ అవసరమున్న అందుబాటులో ఉండి



నావంతు సహయ సహాకారం అందిస్తానని భరోసా కల్పించాడు. జితేందర్ కు శ్రీకాంత్ కుటింభీకులు ధన్యవాదాలు తెలిపారు.

# రామగుండంను మహానగరంగా తీర్చిదిద్దెందుకు సహకరించండి

**- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ - రూ.211.22 కోట్ల అంచనా బడ్జెట్ కు కౌన్సిల్ ఆమోదం**

**- వాస్తవాలకు దగ్గరగా బడ్జెట్ - నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్**

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నగరాన్ని మహా నగరంగా తీర్చిదిద్దేందుకు పాలకవర్గం సహకరించాలని స్థానిక శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రాజ్ ఠాకూర్ కోరారు. ఈ మేరకు గురువారం రామగుండం నగర పాలక సంస్థ కౌన్సిల్ హాల్ లో జరిగిన బడ్జెట్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజకీయాలకు అతీతం గా ఆయా డివిజన్ల కార్పొరేటర్లు సమిష్టిగా, సమైక్యంగా నగరాభివృద్ధి పై దృష్టి సారించాలని సూచించారు. నగర అభివృద్ధికి అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం చే మంజూరు చేయించే భాద్యతను తాను తీసుకుంటానని అన్నారు. మాంచెస్టర్ ఆఫ్ ఇండియా గా పేరుగాంచిన రామగుండం నగరంలో గత కొంత కాలంగా ఓపెన్ కాస్ట్ గనులతో , మూత పడిన పరిశ్రమలతో ఉద్యోగాలు దొరక్క జనాభా తగ్గుతోందని అన్నారు. ఎన్టీపిసి లో కొత్త ప్లాంట్ ఏర్పాటు, జెన్ కో ప్లాంట్ పునరుద్దరణతో పాటు ఇంకా కొత్త పరిశ్రమలను ఇక్కడికి తీసుకోవచ్చి నగరానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రామగుండం లో ఉన్న పరిశ్రమల ద్వారా ఒక మిలియన్ చెట్లు పెంచేలా చర్యలు తీసుకొని కాలుష్యం తగ్గించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. నగర ప్రధాన వ్యాపార కేంద్రమైన లక్ష్మీ నగర్‌ను సంపూర్ణంగా అభివృద్ధి చేసి ప్రముఖ వాణిజ్య ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ముందుకు పోవడం జరుగుతుందని, మొదటి విడతగా డిఎంఎఫ్ టి నిధులు రూ.10 కోట్లు లక్ష్మీ నగర్ అభివృద్ధికే కేటాయించడం జరిగిందని, మరో రూ.29 కోట్ల తో నియోజక వర్గంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. టియుఎఫ్ ఐడిసి రూ.100 కోట్లు, అమృత్ రూ.250 కోట్లతో నగరం లో రోడ్లు, కాలువల నిర్మాణం తో పాటు పవిత్ర గోదావరి నదిలో మురుగు నీరు చేరకుండా ఎస్.టి.పి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడంలో పరస్పర సహకారం అవసరమని అన్నారు. బడ్జెట్ ప్రసంగం లో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపాదించిన అభివృద్ధి పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసేందుకు కార్పొరేటర్లు, అధికారులు సహకారం అందించాలని కోరారు. స్థానిక శాసన సభ్యులు, జిల్లా మంత్రి, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ రామగుండం నగర అభివృద్ధికి సహకారం అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. నగర పాలక సంస్థ పై ఆర్థిక భారం పడకుండా సింగరేణి తదితర సంస్థలతో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు చేయించినందుకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు కృతజ్ఞతలు తెలిపారు. వాస్తవాలకు దగ్గరగా ఉండాలని గతంలో కంటే బడ్జెట్ అంచనాలను కొద్దిగా తగ్గించినట్లు తెలిపారు. ఖర్చులకు తగినట్లుగా మున్సిపల్ ఆదాయం లేనందున నూతన ఆదాయ మార్గాలను సూచించాలని కోరారు. కొంతమంది రేకుల షెడ్ లను పక్కా భవనాలుగా మార్చుకున్నా, పై అంతస్తులు నిర్మించుకున్నప్పటికీ పన్ను మారలేదని తమ దృష్టికి వచ్చిన నేపథ్యంలో ఏప్రిల్ 1 తరువాత మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది ఇంటింటికి వెళ్ళి సర్వే చేసి పన్నుమొత్తాలను పునః సమీక్షించాలని కోరారు. కాగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.211 కోట్ల 22 లక్షల 27 వేల అంచనా లతో రూపొందించిన బడ్జెట్ కు సమావేశంలో ఏక గ్రీవంగా ఆమోదం తెలిపారు. అంచనా వ్యయం రూ.196 కోట్ల 42 లక్షల 41 వేలు కాగా మిగులు రూ.14 కోట్ల 79 లక్షల 86 వేలుగా ప్రతిపాదించారు. ఇంకా ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులతో పాటు, నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్, డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, సెక్రెటరీ రాజు, అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు, ఎస్ఇ చిన్న రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుచరణ్, ఎగ్జామినర్ షేక్ మస్తాన్ ఖాజా, సూపరింటెండెంట్ మనోహర్, అకౌంట్స్ ఆఫీసర్ అర్చన, అకౌంటెంట్ నాగరాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.





# ఎన్నికల నియమావళి ప్రకారం విధులు నిర్వర్తించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారులు, సిబ్బం ది ఎన్నికల నియమావళి ప్రకారం విధులు నిర్వర్తించా లని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఏఎల్ఎంటిఎస్ లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల నియమావళి ప్రకారం సిబ్బంది ఎక్కడా ఏ తప్పు జరగకుండా చూసుకోవాలని సూచించారు. పోల్ చిట్టీలు పంపిణీ చేయడం నుంచి పోలింగ్ కేంద్రంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. పోలింగ్ సమయంలో ఏమైనా సమస్యలు తలెత్తితే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని తప్పకుండా పాటించాలని తెలిపారు. పలువురు అధికారులు పోలింగ్ సందర్భంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, ఆర్డీవో కే మహేశ్వర్, డిఆర్డిఓ శ్రీధర్, తిమ్మాపూర్ తహసిల్దార్ కనకయ్య, కలెక్టరేట్ ఈ సూపరిండెంట్ మాధవి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్**

రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో దానికి సంబంధించి అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నోడల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. దీనికి అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఆయా శాఖల్లో యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకోవాలని, ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. వివిధ అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. డి ఆర్ డి ఓ శ్రీధర్, జెడ్పి సీఈవో శ్రీనివాస్, ఆర్డీవో కే మహేశ్వర్, శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# భూఆక్రమణకు పాల్పడ్డందుకు మాజీ సర్పంచ్ అరెస్ట్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నకిలీ ధృవపత్రాలు సృష్టించి అక్రమంగా భూఆక్రమణకు పాల్పడ్డందుకు కొత్తపల్లి పోలీస్ స్టేషన్ నందు మంగళవారం 9 మందిపై కేసు నమోదు అయ్యాయి. ఈ కేసులో A4 నిందితుడిగా ఉన్న గంగాధర మండలంలోని గట్టుబుత్కూరు గ్రామ మాజీ సర్పంచ్ అయిన గంగాధర కనకయ్య ను గురువారం నాడు కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేసి, గౌరవ కోర్టులో హాజరు పరిచి, 14 రోజుల రిమాండ్ విధించగా జైలుకు తరలించారు. ఈ కేసులో ఇదివరకే నందెల్లి మహిపాల్ ను అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.

# ఆదర్శనగర్ పూరిగుడిసె బాధితులను ఆదుకోండి

**- బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్ వినతిపత్రం సమర్పించిన బిజెపి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలోని ఆదర్శ నగర్ ప్రాంతంలో అగ్ని ప్రమాదానికి గురైన దాదాపు 30పూరి గుడిసెల బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ కు కరీంనగర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలు వినతి పత్రం సమర్పించారు. తామంతా నిరుపేద కుటుంబాల కు చెందినవారమని, గుడిసెలు కాలిపోయి నిలువ నీడ లేక ఉన్నామని , తమకు ప్రభుత్వం ద్వారా తగిన సాయం చేయాలని బాధితులు ఈ సందర్భంగా కోరారు. కరీంనగర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదానికి గురైన పూరి గుడిసెల బాధితులకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు తగిన సహాయం చేయడానికి అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలని కోరారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, వంట పాత్రలను ఇతర సామాగ్రిని అందించడమే కాకుండా, ప్రతిరోజు అల్పాహారం , భోజనం అందిస్తున్నారని తెలిపారు. గుడిసెలు దగ్ధమై నిలువ నీడ లేక ఉన్న బాధిత కుటుంబాల కు ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. అగ్ని ప్రమాద ఘటనపై దర్యాప్తు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పి

**సూర్య మల్లాపూర్**



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను డీఎస్పి ఉమా మహేశ్వర్ రావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులను పరిష్కరించాలని ఎస్ఐ పబ్బ కిరణ్ కుమార్ ను ఆదేశించారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి సీజ్ చేసిన వాహనాల వివరాలు తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇక్కడ సిఐ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

# డబుల్ గదుల లబ్దిదారులను ఇబ్బందులు పెట్టొద్దు

**- అధికారులు సమస్య పరిష్కరించాలి. - కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్**

**సూర్య, ఇల్లంతకుంట**

ఇల్లంతకుంటలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ నుకలిసి గోడు వెళ్లబోసుకున్న పెద్దలింగా పూర్ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు. డబుల్ గదుల లబ్ధిదారులకు కరెంటు, నీటి సరఫరా చేయాలి. మానకొండూర్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ జిల్లా కలెక్టర్, అధికారు లతో మాట్లాడి లబ్ధిదారుల సమస్య పరిష్కారం చేయాలి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన 40 మంది లబ్ధిదారులకు అప్పటి తహశీల్దార్ గ్రామసభ ద్వారా 40 మంది నిరుపేద ఇళ్లులేని లబ్ధిదారులను ఎంపిక చేసి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించడం జరిగిందని, లబ్ధిదారులు ఇళ్లలోకి పోయాక ప్రస్తుతం నీళ్లు, కరెంటు లేకుండా ఇబ్బందులు కలిగేలా చేయడం సరికాదని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్అన్నారు. జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు క్యాంపు కార్యాలయంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ,మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ కరీంనగర్ జిల్లా పరిషత్తు చైర్మన్ తుల ఉమలను పెద్దలింగాపూర్ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు కలిసి సమస్య విన్నవించారు. ఆయన మాట్లాడు తూ పెద్దలింగాపూర్ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల్లో 90శాతం నిరుపేద దళితులే ఉన్నారని, డబుల్ గదుల ఇళ్లలో ఉంటున్న లబ్ధిదారులకు కరెంటు, నీళ్లు ఇవ్వకుండా ఎందు కు ఇబ్బందులు పెడుతున్నారో అధికారులను స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అడిగి సమస్య పరిష్కారం చేయాలని లబ్ధిదారులకు నీళ్లు, కరెంటు సరఫరా విషయంలో అధికారులను అడిగితే ఎమ్మెల్యే గారిని అడగండి అంటూ లబ్ధిదారులకు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడమేంటన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు,మండల పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి,ప్యాక్స్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి,ఇల్లంతకుంట ఎంపిటిసి ఓగ్గు నర్సయ్య యాదవ్,వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు వున్నారు.



# దేదీప్యమానం వనదేవతల జన విశ్వాసం



ఒక్కొక్క విశ్వాసం వెనుక ఒక్కొక్క ఇతిహాస నేపథ్యం ఉంటుంది. ఒక్కొక్క సంస్కృతి వెనుక ఒక చరిత్ర ఉంటుంది అలాంటి చరిత్రలో నుంచి పుట్టింది సమ్మక్క సారక్క జాతర. ఇది పురాణ నేపథ్యం కాదు అలా అని కల్పితమైన చరిత్రనో కథనో కాదు. మనుషులని దేవుళ్ళుగా కీర్తిస్తూ కొలవబడుతున్న మహోన్నతమైన విశ్వాసానికి ప్రతీక ఈ జాతర. ఇక్కడ గోపురాలు, ధ్వజ స్తంభాలు, మంటపాలు, ద్వారాలు లాంటి ఆర్భా టాలు ఉండవు. ఉపవాసాలు,దీక్షలు, వ్రతాల్లా ంటి కఠిన నియమాలు ఉండవు. మనసును తల్లులపై లగ్నం చేసి మన బాధలు చెప్పుకుని కోరికలు కోరి తరించడమే ఇక్కడి పద్ధతి. అమ్మలకు నైవేద్యంగా పెట్టే బెల్లం ఇక్కడి భాషలో బంగారంగా కొనియాడబడుతుంది. ఒక్కొక్కరి శక్తి కొలది దేవతలకు మొక్కులు చెల్లించుకుంటారు. కొందరు తలనీలాలు ఇస్తారు. ఇంకొంత మంది విరాళాలు ఇస్తే ఇంకొందరు కోళ్లను, మేకలను అమ్మలకు సమర్పిస్తారు. ఇది పూర్వం నుండి వస్తున్న ఆచారం.

**చరిత్రలోకి వెళితే ..**

మేడరాజుకు దొరికిన ఒక చిన్నారిని సమ్మక్కగా పెంచి మేడారం రాజు పడిగిద్ద రాజుకు ఇచ్చి కల్యాణం చేస్తాడు. శిస్తు కట్టలేదని కాకతీయ రాజు మొదటి ప్రతాపరుద్రుడు మేడారం పై దండయాత్ర చేస్తాడు. ఆ యుద్ధంలో సమ్మక్క తండ్రి మేడరాజు,భర్త పడిగిద్ద రాజు కూతురు సారలమ్మ,అల్లుడు గోవిందరాజు మరణించగా కొడుకు జంపన్న సంపెంగ వాగులో పడి ఆత్మహత్య చేసుకుంటాడు. తరువాత యుద్ధంలో కాకతీయ సైనికులతో పోరాడి రక్తసిక్తమైన గాయాలతో సమ్మక్క చిలుకలగుట్ట వైపు వెళ్లి అదృశ్యమౌతుంది. తరువాత అక్కడి వారికి దొరికిన కుంకుమ భరిణెను సమ్మక్కగా భావించి ఆనాటి నుండి ప్రతి రెండేళ్లకొక సారి మాఘ శుద్ధ పూర్ణిమ నాడు జాతర జరపడం ఆనవాయితీగా వస్తుంది.

నాలుగు రోజులు జరిగే ఈ జాతరలో తొలుత సారలమ్మ , పడిగిద్ద రాజు, గోవిందరాజు తరువాత రోజు ప్రభుత్వాధికార లాంచనాలతో సమ్మక్క గుస్సాడి ఆదివాసీల డప్పు చప్పుళ్ళ నడుమ వనం విడిచి జనంలోకి వచ్చే గద్దెల ప్రవేశం జానపద ఆధ్యాత్మికత వైభవాన్ని చాటుతూ భక్తులను తన్మయత్వాన్ని పంచుతుంది. ఒకప్పుడు కేవలం ఆదివాసీలు,గిరిజనులు మాత్రమే చేసుకునే పండుగ ప్రస్తుతం తెలంగాణ మాత్రమే కాకుండా ఆంధ్ర ప్రదేశ్,మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, ఒడిషా రాష్ట్రాలకు విస్తరించి ఆసియాలోనే అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి గాంచింది. ఎలాంటి ఆర్భాటాలు లేని సామాన్యుల పండుగ సమ్మక్క సారలమ్మ జాతర. ఏ పుస్తకాల్లో లిఖించకున్నా ఒకరి నుండి ఒకరు తెలుసుకుని శతాబ్దాలుగా కాపాడుకుంటున్న అస్తిత్వం ఇది. మీరు కూడా వెళ్లి రండి.... దర్శించుకున్న వారైతే మీ బంధుమిత్రులకు తెలపండి...

శానార్థులు...

**- కొత్త అనిల్ కుమార్**





## గద్దెలపై కొలువు దీరిన వన దేవతలు

**సూర్య, జమ్మికుంట రూరల్**

సమ్మక్క – సారలమ్మ నామస్మరణతో జమ్మికుంట మండలం లోని తనుగుల, వావిలాల, కేశవాపూర్ గ్రామాలలో సమ్మక్క – సారలమ్మ జాతర ప్రాంతాలన్నీ మారుమ్రోగాయి. జాతరకు వెళ్లే దారుల అన్ని జనాలతో నిండిపోయాయి. జాతరలో అతిముఖ్యమైన ఘట్టం గురువారం సాయంత్రం ఆవిష్కృతమైంది. వేలాది మంది భక్తుల పారవశ్యం, డప్పు చప్పుళ్ల మధ్యలో యువకుల నృత్యాలు, కోయదొరలు, శివసత్తుల పూనకాలు, పోలీస్ బందోబస్తు మధ్య బుధవారం సారలమ్మ ను, గురువారం కోయ పూజారులు వన దేవత సమ్మక్కను గద్దెలపైకి చేర్చారు. దీంతో సమ్మక్క – సారలమ్మ తల్లులను దర్శించుకునేందుకు జనాలు బారులు తీరారు. శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు సమ్మక్క – సారలమ్మ తల్లులను గద్దెలపై దర్శించుకునేందుకు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు జాతర జరిగే ప్రాంతాలకు రానుండడంతో జాతర జరిగే ప్రదేశాలన్నీ జన సంద్రోహంగా మారనున్నాయి. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆయా జాతర కమిటీ సభ్యులు తగు ఏర్పాట్లను చేపట్టారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**- ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రముఖులు**

**- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు**



**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం మూడ పెల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం గురువారం రోజున అంగరంగ వైభవంగా జరిగింది స్వామివారి కల్యాణము బ్రహ్మోత్సవాల మాదిరిగా కనుల పండగ జరిగింది ఇట్టి ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు కళ్యాణ ఉత్సవంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు వినోద్ కుమార్ వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు పలువురు ప్రముఖులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారో గ్యాలతో రాబోవు వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండి పాడిపంటకులకు కొదువ లేకుండా ప్రజలందరిపై స్వామివారి కృపా కటాక్షములు ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు అనంతరం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు నీవు ఉత్సవాల్లో మండల వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## హుజురాబాద్‌లో మంత్రి పొన్నం పర్యటన

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ శుక్రవారం రోజున హుజురాబాద్ నియోజకవర్గంలోని పలు సమ్మక్క జాతరలను సందర్శించను న్నట్లు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు తెలిపారు. నియోజకవర్గంలోని వీణవంక మండల కేంద్రంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర కు హాజరవుతారని, అనంతరం హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు హాజరై సమ్మక్క సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

## కలెక్టరేట్ ముందు తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయండి

**- బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భారతీయ మజ్దూర్ సంఘ్ ఈనెల 27న రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాల వద్ద తలపెట్టిన ధర్నాలను కార్మికులు విజయవంతం చేయాలని బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కరీంనగర్లోని ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల 17,18 వ తేదీల్లో గోదావరిఖనిలో జరిగిన భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర మహాసభలలో కార్మికుల సంక్షేమం కోసం పలు తీర్మానాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. తెలంగాణలో గత 15 సం,లు గా కార్మికులకు కనీస వేతన చట్ట సవరణ చేయకుండా కార్మికుల జీవితాలతో ప్రభుత్వాలు ఆడుకుంటున్నాయనీ విమర్శించారు. తక్షణమే కనీస వేతన చట్ట సవరణ చేసి జీవో ను అమలు చేయాలనీ, . ప్రతి కార్మికునికి పిఎఫ్, ఈసీఐ , విద్య, వైద్య, గృహ పథకాలు అమలు చేయాలని బి ఎం ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేసి, కేంద్ర ప్రభుత్వం తో సమానంగా జీతాలు ఇచ్చే విధంగా జీవోను అమలు చేయాలని, అంగన్వాడీ, ఆశా, మిడ్ డే మీల్స్ వంటి వర్కర్స్ ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి గ్రాడ్యుటి బెనిఫిట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు .బీడీ మజ్దూర్ మహా సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం. సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఈఎస్ఐ బెనిఫిట్ పొందే కార్మికులు ఈ జిల్లా లో అదిక సంఖ్య లో ఉన్నప్పటికీ ఈఎస్ఐ హాస్పిటల్ లేక కార్మికులు ఆర్థికంగా కుంగి పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కాబట్టి తక్షణమే ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు తొర్తి శ్రీనివాస్, స్ట్రీట్ వెండర్ నాయకులు ఆకుల తిరుపతి, మెడికల్ రిప్రజెంటేటివ్స్ నాయకులు ఆముదుర్తి రవి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## వాలంటీర్లకు టీ షర్ట్ ల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద గల సమ్మక్క – సారలమ్మ జాతరలో భక్తులకు సేవలు అందించే వాలంటీర్లకు గురువారం హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్ టీ షర్టు, విజిల్ లను పంపిణీ చేశారు. జాతర సమయంలో భక్తులకు సేవలందించడానికి గాను ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, వాగ్దేవి డిగ్రీ కాలేజ్ కు చెందిన 30 మంది విద్యార్థిని, విద్యార్థులు రావడం పట్ల వారిని అభినందించారు. సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావడం మంచి లక్షణం అని చైర్మన్ మూగల రాజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎస్ఐ రాజు గౌడ్, డైరెక్టర్లు, డిగ్రీ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు దివ్య ఆయుర్వేద ఔషధం స్వర్ణ ప్రశన

**- పిల్లల వైద్య శిబిరానికి భారీ స్పందన**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలోని శ్రీ సంహి త ఆయుర్వేద హాస్పిటల్ లో నిర్వహించిన చిన్నపిల్లల వైద్య శిబిరానికి విశేష స్పందన లభిం చింది .అధిక సంఖ్యలో పిల్లలు హాజరై స్వర్ణ ప్రాశన ఔషధాన్ని సేవించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ .రావణవేణి ప్రభాకర్ , డా.శుశృత ప్రియదర్శిని మాట్లాడుతూ దాదాపు 12 సంవత్సరాలుగా స్వర్ణ ప్రాశన ఔషధాన్ని పరిచయం ఉన్నవారికి , ఆయుర్వేదం పై అవగాహన ఉన్న వారికి ప్రత్యేకంగా తయారు చేసి ఇస్తున్నామన్నానీ, చిన్నారుల పాలిట దివ్య ఆయుర్వేద ఔషధం స్వర్ణ ప్రాశన అని తెలిపారు. . ముఖ్యంగా ఈ ఔషధాన్ని సేవించిన పిల్లల్లో మంచి ఫలితాలు ఉన్నాయన్నారు. ఎంతోమంది పిల్లలు మానసికంగా ,శారీరకంగా దృఢంగా తయారయ్యారనీ, వాళ్ళల్లో రోగ నిరోధక శక్తి పెరుగిందన్నారు. ఇలాంటి దివ్య ఔషధం అందరికీ చేరాలన్న సత్ సంకల్పంతో , స్వల్ప వ్యయంతో స్వర్ణ ప్రాశన శిభిరం నిర్వహించి, దాదాపు 120 మంది పిల్లల కు ఔషధాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగాప్రతి పుష్యమి నక్షత్రము రోజు వేసుకునే ఈ ఔషధాన్ని క్రమం తప్పకుండా 30 నెలలు వేసుకున్నట్లైతే అద్భుతమైన ఫలితాలనుపొందవచ్చన్నారు .ఇకనుండి ప్రతి పుష్యమి నక్షత్రం రోజున ఈ శిభిరం ఉంటుందనీ, 16 సంవత్సరాల లోపు పిల్లలు దీన్ని ఉపయోగించుకోగలరని తెలియజేశారు . చిన్నారుల వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ డాక్టర్ ప్రభాకర్ ఈ సందర్భంగా ధన్యవాదములు తెలియజేశారు .

## అనుమతి లేని వెంచర్లపై అధికారుల కొరడా

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణ పరిధిలో అనుమతి లేకుండా వెలుస్తున్న వెంచర్లపై మున్సిపాలిటీ అధికారులు కొరడా జులిపించారు మున్సిపాలిటీ పరిధిలోని అబాది జమ్మికుంటలో 1164 .1165 సర్వే నెంబర్లలో ఎలాంటి అనుమతి లేకుండా వెంచర్లు వేసి ప్లాట్లు విక్రయిస్తుండగా గురువారం మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ తమ సిబ్బందితో కలిసి వెళ్లి హద్దురాళ్లను తొలగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా వెంచర్లు చేసి ప్లాట్లు విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు భూ యజమానులు మున్సిపాలిటీ ని సంప్రదించి తగిన అనుమతులు పొందాలన్నారు కొనుగోలుదారులు కూడా అన్ని విషయాలు పరిశీలించి ప్లాట్లు కొనుగోలు చేయాలన్నారు అనుమతి లేని ప్లాట్లకు భవిష్యత్తులో భవన నిర్మాణానికి అనుమతి రాదని బ్యాంకు లోన్లు రావని మౌలిక సదుపాయాలు కల్పించబడవని స్పష్టం చేశారు కమిషనర్ వెంట మున్సిపాలిటీ అధికారులు ఉన్నారు

# గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క-సారలమ్మ

## -అమ్మవారికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు

**సూర్య-గోదావరిఖని:**
ఇక్కడి గోదావరి నది ఒడ్డున జరుగుతున్న వనదేవతల జాతరలో సమ్మక్క-సారలమ్మలు వనం వీడి జనారణ్యంలోకి వచ్చి గద్దెలపై కొలువుదీరారు. గురువారం సాయంత్రం సంప్రదాయబద్ధంగా ఆదివాసి, గిరిజన పూజారులు సమ్మక్క అమ్మవారిని జనగామ గ్రామం నుంచి గద్దెపైకి తీసుకోవచ్చారు. దేవత రాకను సూచిస్తూ డప్పులు, శంఖం ధ్వనులతో ఈ ప్రాంతం ప్రతిధ్వనించింది. ఆధ్యాత్మిక ఉత్సవాన్ని బలపరిచే విధంగా సమ్మక్క గద్దెపై కొలువుదీరింది. ఇప్పటికే బుధవారం సాయంత్రం సరలమ్మ గద్దెపై రావడంతో శుక్రవారం ఇద్దరు తల్లులు భక్తులకు దర్శనమిస్తారు. దీంతో భక్తులు పెద్ద ఎత్తున మొక్కులు చెల్లించుకొనున్నారు. శనివారం సాయంత్రం దేవతలు వన ప్రవేశం చేయడంతో జాతర ఉత్సవాలు ముగుస్తాయి. మొక్కులు, దర్శనం కోసం వచ్చే వారి సంఖ్యతో గోదావరి నది పరివాహక ప్రాంతం పూర్తిగా భక్తులతో నిండిపోయింది. ఈసారి ఏర్పాట్లను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్వయంగా తానే పర్యవేక్షించడం, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలంటూ పదేపదే అధికారులను ఆదేశించడంతో ఏర్పాట్లపై భక్తులు సంతోషం వ్యక్తం చేయడం కనిపించింది. మునుపెన్నడూ లేని విధంగా అధికారులు ఏర్పాట్లు చేయడంతో భక్తులు ఎటువంటి



ఇబ్బందులకు గురికాకుండా మొక్కులు చెల్లించుకుంటున్నారు. సమ్మక్కను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు స్వయంగా జనగామ గ్రామానికి వెళ్లి గద్దెలపైకి ఆహ్వానించారు. అమ్మవారు గద్దెల పైకి వచ్చే సందర్భంగా ఏటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.





# వీణవంకలో పోలీస్ బందోబస్తు నడుమ గద్దెకు సమ్మక్క తల్లి

**సూర్య, వీణవంక**
వీణవంక మండల కేంద్రంలో గురువారం సాయంత్రం కోయ పూజారులు గ్రామ పొలిమేరల్లో కంకపొదల నుండి సమ్మక్కను పూజించిగా స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన స్వగ్రామమం కావడంతో చిలుకలగట్టు నుండి ఊరేగింపుతో డప్పు చప్పుళ్ళ మధ్య నృత్యాలతో బయలు దేరారు. జాతర ధర్మకర్త యువ్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి లకు గతంలో నుండి విభేదాలున్నాయి.





ఉదయనందన్ రెడ్డి సమ్మక్క ఊరేగింపు బయలు దేరాడానికి తన అనుచర బలగంతో రావడంతో హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ ఆధ్వర్యములో జమ్మికుంట పట్టణ సీఐ రవి, హుజురాబాద్ రూరల్ సీఐ సంతోష్, ఎస్ఐ వంశీ కృష్ణ ఆధ్వర్యంలో 30 మంది డిస్ట్రిక్ట్ గార్డ్ ల భద్రత నడుమ సమ్మక్క గద్దె పై కొలువు తీరింది. దీంతో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులు, పాడి ఉదయనందన్ రెడ్డి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని చల్లూరు, కోర్కల్, పోతిరెడ్డి పల్లి లో కోయ పూజరుల మంత్రోచ్ఛారణలతో డప్పు చప్పుళ్ళు, నృత్యాలతో సమ్మక్కను గద్దె పైకి తీసుక వచ్చారు. ఈ కార్యక్రమంలో చల్లూరు కమిటీ చైర్మన్ గడ్డం కుమార్, పోతిరెడ్డి పల్లి కమిటీ చైర్మన్ లు పరిపాటి వేణు గోపాల్ రెడ్డి, పరిపాటి పవన్ రెడ్డి, కోర్కల్ లో కర్ర వినయ్ రెడ్డి, మర్రి స్వామి లు పాల్గొన్నారు.



# స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు వాటర్ ప్యాకెట్ల పంపిణీ

**సూర్య-పెద్దపల్లి రూరల్**
గాయత్రి విద్యానికేతన్ కి చెందిన స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు మండలం లోని తుర్కల మద్దికుంట లో నిర్వహిస్తున్న సమ్మక్క సారక్క జాతరలో భక్తులకు వాటర్ ప్యాకెట్ల పంపిణీ చేసినట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగం యొక్క వ్యవస్థాపకుడు అయిన లార్డ్ బాడెన్ పావెల్ గారి జన్మదినం సందర్భంగా జాతరకు విచ్చేసిన భక్తకోటి దాహార్తి తీర్చడానికి వాటర్ ప్యాకెట్ల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. చిన్నతనం నుండే విద్యార్థులలో సేవాభావం, క్రమ శిక్షణ, దేశ భక్తి తదితర గొప్ప లక్షణాలను పెంపొందించడానికి మా పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ని ఏర్పాటు చేశామని, అందులో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తుల దాహార్తి తీర్చిన స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను జాతర నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, గైడ్ కెప్టెన్ స్రవంతి, రజియుద్దీన్, నవీన్, పాల్గొన్నారు.

# పసిపాప గుండెకు అండగా ఎమ్మెల్యే ఇచ్చిన మాట ను నిలబెట్టుకున్న మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన చిలువేరీ నరేష్-శరణ్య దంపతుల నాలుగు నెలల పాప గుండెకు రంధ్రం తో బాధపాటుతున్న నేపథ్యంలో పాప గుండె ఆపరేషన్ నిమిత్తం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దంపతులు వారి ఇంటికి వెళ్లి లక్షరూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా అయన ఆపరేషన్ కు అయ్యే వరకు దగ్గరుండి చూసుకొంటానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే అని పలువురు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కొడిమ్యాల మండల ప్రజలు అభినందించారు. గత కొన్ని రోజుల క్రితం పాప ఆరోగ్య పరిస్తితి తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తా అని మాట ఇచ్చారు.ఈ రోజు పాప కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలను అందించారు.ఈ కార్యక్రమం లో పిసిసి రాష్ట్ర కార్యదర్శి గోగూరి మహిపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలివేరి నారాయణ గౌడ్, మాజీ డిసిసిబి డైరెక్టర్ గుడి మల్లికార్జున్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు జామల్పూరి రాజేశ్వరి రాజేందర్, నాయకులు కొండూరి రాజు,కంచర్ల రవి, జితేందర్ రెడ్డి, పాశపు కిషన్ రెడ్డి, మారుపాక రాజు, మంద శ్రీను,సురేందర్ రెడ్డి, సాయి,రంజిత్, కళ్యాణ్,సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# శివసాల మల్లన్న దేవుని ప్రథమ వార్షికోత్సవము

**సూర్య ధర్మపురి:**
జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని తుమ్మెనాల గ్రామ శివారులోని పసుల పాపన్న గుట్ట వద్ద వెలిసిన శివసాల మల్లన్న దేవుని ప్రథమ వార్షికోత్సవము ఈనెల 24 నుండి 26 వరకు మూడు రోజులు



అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు లశెట్టి నందయ్య స్వామి, సుజాత లు తెలిపారు. 24 శనివారం ఉదయం శాలపల్లె నుండి తుమ్మేనాల దేవాలయం వరకు స్వామివారి ఉత్సవమూర్తుల ఊరేగింపు. అదే రోజు సాయంత్రం స్వామి వారి మైలలు. 25 ఆదివారం ఉదయం స్వామి వారికి ధర్మపురి గోదావరిలో పవిత్ర స్నానం, సాయంత్రం భజన కార్యక్రమాలు. 26 సోమవారం పట్నాలు, బోనాలు, అగ్నిగుండాల కార్యక్రమాలను ఒగ్గు కళాకారులు బొల్లి లచ్చన్న, తిరుపతి, పెరుగు మహేష్ ల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు నందయ్య స్వామి తెలిపారు. మధ్యాహ్నం భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమము జరుగును. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరుకానున్నారని అన్నారు. ఈ భగవత్ కార్యక్రమానికి పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని సేవించి మల్లన్న దేవుని కృపకు పాత్రులు కాగలరని నందయ్య స్వామి కోరారు.

## మహిమ గల దేవుడు శివసాల మల్లన్న

**- వ్యవస్థాపక అధ్యక్షులు లసెట్టి నందయ్య స్వామి సుజాత**

15 ఏళ్ల క్రితమే పసుల పాపన్న గుట్టవ పైన స్వయంభు వెలసిన దేవుడు శివసాల మల్లన్న దేవుడని నందయ్య స్వామి అన్నారు. గత 15 సంవత్సరముల క్రితం ధర్మపురి మండలం రాయపట్నం గ్రామానికి చెందిన ప్రవీణ్ తన తండ్రి తిరుపతి ఆరోగ్యం బాగాలేక శాలపల్లెలో నివాసం ఉంటున్న తన వద్దకు తీసుకువచ్చారని అన్నారు. తిరుపతి ఆరోగ్య పరిస్థితి పరిశీలిస్తుండగా నాలుగు సంవత్సరాల బాలుడు అప్పని ప్రవీణ్ ఏడుస్తూ నాతో రండి నాతో రండి అని తుమ్మెనాల శివారులోని పసులపాపన్న గుట్ట పైకి తీసుకెళ్లాడని అక్కడ మల్లన్న దేవుని ప్రతిమలు కనిపించాయని నందయ్య స్వామి అన్నారు. ఆ గుట్ట పైకి యువకులు, బలవంతులైన వారే ఎక్కలేరని అలాంటిది బాలుడు ఆ గుట్టపైకి అవలీలగా వెళ్లగలిగాడని అది ఆ శివసాయి మల్లన్న మహత్యమేనని నందయ్య స్వామి అన్నారు. 15 ఏళ్ల క్రితమే స్వయంబుగా వెలిశాడని స్వామి పేర్కొన్నారు.

# గురుకుల ప్రిన్సిపాల్ తాడూరి రవీందర్ కు డాక్టరేట్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో గల బిసి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ తాడూరి రవీందర్ తెలుగు సాహిత్యం పై ఆయన చేసిన పరిశోధనకు కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టా అందించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మేడిగడ్డకు చెందిన రవీందర్ జగిత్యాల సుప్రసిద్ధ కథా రచయిత కెవి నరేందర్ రచనలపై పరిశీలన అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి గాను డాక్టరేటు ప్రధానం చేసినట్లు కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ ఎస్. నరసింహాచారి తెలిపారు. తెలుగు విభాగం ప్రొఫెసర్ పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో రవీందర్ తన పరిశోధన గ్రంథాన్ని పూర్తి చేశారు. డాక్టరేట్ పొందిన సందర్భంగా పలువురు ఆచార్యులు, పరిశోధకులు, మిత్రులు, పలువురు విద్యాభిమానులు అభినందించారు.

# సమస్యలు పరిష్కరించాలని మంత్రికి విన్నపం

**- ఎంపీటీసీ దొడ్డ గీతారాణి బాలాజీ**

**సూర్య ముత్తారం**
ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సమస్యలు పరిష్కరించాల్సిందిగా రాష్ట్ర సచివాలయంలో ఐటి, పారిశ్రామిక , శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యులు దుదిల్ల శ్రీధర్ బాబు ను కలిసి వినతి పత్రం ఇచ్చిన అడవి శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ. అడవి శ్రీరాంపూర్ గ్రామానికి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా వచ్చే నీళ్ల కెనాల్ను పూర్తి చేసి కొత్త మాటు ద్వారా గ్రామంలోని అన్ని చెరువులకు నీళ్లు ఇవ్వాలని కోరారు. అడవి శ్రీరాంపూర్ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరిన సందర్భంగా మొత్తం గదులను తొలగించి అత్యాధునిక సౌకర్యాలతో కూడిన నూతన భవనం నిర్మించడానికి నిధులు మంజూరు చేయవలసిందిగా కోరారు. వీరి వెంట అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.